# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption


శుక్రవారం
01-08- 2025
సంపుటి: 01
సంచిక: 07
పేజీలు: 10+10
వెల: 05/-

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# నగరం నడిబొడ్డున సంయా దందా

## అంగట్లో సరుకుగా అమ్మతనం

- హైదరాబాద్ టూ అహ్మదాబాద్
- పాత సామెత మూడు పువ్వులు ఆరు కాయలు
- కొత్త సామెత మూడు స్పెర్మ్ లు ఆరు అండాలు
- ఒక్కో క్వాలిటీ కి ఒక్కో రేటు
- అందానికి ఆసరాగా అద్దా కూలీలు
- నో సెంటిమెంట్ ఓన్లీ అమౌంట్
- వీర్యానికి ఐదు వేలు అందానికి పది వేలు
- నెక్స్ట్ టార్గెట్ కాలేజీ యువత





**హైదరాబాద్:**
హైదరాబాద్ లో సరోగసి దందాలో సంచలన విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఇటీవల ఒకట్రెండు వెబ్సరీస్లో, సినిమాల్లో స్పెర్మ్ కలెక్షన్కు సంబంధించిన సీన్లు వెగటు పుట్టేలా ఉన్నా.. అవి పూర్తిగా బిజినెస్ మోడ్లో ఉన్నాయనేది వాస్త-వం. ఇందులో స్పెర్మ్ కోసం వారికి పోర్న్ వీడియోలు చూపించడం, అమ్మాయిలను ఎరగా వేసి వారి నుంచి కలెక్ట్ చేసి వాటిని ఒక కంటైనర్ లో పెట్టి స్టోర్ చేయడం వంటి దృశ్యాలు ఇలా కూడా చేస్తారా అనే రీతిలో ఉన్నప్పటికి ఈ తరహా దందా భాగ్యనగరంలోనే జరుగుతున్నదంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. మిగత 8 లో


## ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది



- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్
- తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్


## ప్రమోషన్ల షెడ్యూల్ వచ్చేసింది

- తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుభవార్త
- గెజిటెడ్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించేందుకు అనుమతి
- ఆగస్టు 2 నుంచి పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమై పది రోజుల్లో పూర్తవుతుంది.
- దీని ద్వారా దాదాపు 2,000 మంది ఉపాధ్యాయులకు లబ్ధి
- స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్లతో భర్తీ
- ఈ నిర్ణయం ఉపాధ్యాయులలో హర్షం




తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు ప్రభుత్వం ఒక మంచి కబురు చెప్పింది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న గెజిటెడ్ హెడ్ మాస్టర్, అలాగే స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## సిగాచీ ప్రమాదంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు



- ప్రభుత్వంపై సీరియస్
- కౌంటర్ దాఖలుకు 3 వారాల గడువు
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు సాయం చేయడంలో ప్రభుత్వం చొరవ చూపాలని సూచించింది
- తదుపరి విచారణ ఆగస్టు 27కి వాయిదా

## మాలేగావ్ పేలుళ్ల కేసు తీర్పుపై స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ



- నిందితులంతా నిర్దోషులే అయితే....
- ఆ ఆరుగురిని ఎవరు చంపినట్టు...?
- కోర్టు తీర్పు అసంతృప్తి కలిగించిందన్న ఎంఐఎం ఎంపీ
- ఈ తీర్పుపై ఫడ్న వీస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తుందా అని ప్రశ్న

## సొంత భూమి ఉన్న రైతులకు పండగే



- ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు
- నేషనల్ హార్టికల్చర్ బోర్డు ద్వారా టమాట, గులాబీ సాగుకు రూ.1.12 కోట్ల వరకు సబ్సిడీ
- పండ్ల తోటల సాగుకు రూ.75 లక్షల వరకు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి కూడా రాయితీలు ఇస్తున్నారు.
- ఆయిల్ పామ్ సాగుకు ఉచితంగా మొక్కలు అందిస్తున్నారు.
- ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## సిగాచి పేలుడు... సర్కార్‌కు నోటీసులు




- సిగాచి పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్..
- ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ
- మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది
- పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని పిటిషన్
- బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం

**హైదారాబాద్**
తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై - మిగతా3లో

# సంపాదకీయం

## రెండు దశాబ్దాల కల నెరవేరిన వేళ..

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి 2003వ సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. వేలాది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 2004 ఏప్రిల్‌లో పరీక్ష రాశారు. అదే ఏడాది జూన్‌లో ఫలితాలు కూడా ప్రకటిం చారు. తర్వాత నెలలో నియామక ప్రక్రియ ఉంటుందని చెప్పిన ప్రభుత్వం, ఆ నియామకాలను 2005 నవంబర్‌లో పూర్తి చేసింది. అయితే 2004లో జనవరి ఒకటి నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమల్లోకి వచ్చిన నూతన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని, అదే ఏడాది సెప్టెంబర్ ఒకటి నుండి అప్పటి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో 2003లో విడుదలైన నోటిఫికేషన్‌లో ఈ నూతన పెన్షన్ పథకాన్ని గురించి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కేవలం నియాకపు తేదీని పరిగణించింది. డీఎస్సీ-2003 వారికి జీపీఎఫ్ స్థానంలో సీపీఎస్ ఖాతా ప్రారంభించింది. దీంతో ఆందోళనకు గురైన డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు వారి సంఘాల సహాయంతో ప్రభుత్వ పెద్దలను, అధికారులను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. పైగా వారికి నూతన పెన్షన్ పథకాన్నే అమలు చేసింది. పాత పెన్షన్ స్కీమ్‌నే కొనసాగించాలని విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో డీఎస్సీ-2003 ఉపాధ్యాయులే నాయ కులుగా, కార్యకర్తలుగా "డీఎస్సీ-2003 పాత పెన్షన్ సాధన సమితి"ని ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ప్రారంభించారు. పాత పెన్షన్ అమలుకు రాజకీయ నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యం కారణంగా, తప్పనిసరి పరిస్థితుల్లో న్యాయం కోరుతూ 2019లో సీనియర్ న్యాయవాది, కీర్తిశేషులు రామచంద్రరావు ద్వారా హైకోర్టును ఆశ్రయించారు. ఆనాటి నుండి హైకోర్టులో సుదీర్ఘ కాలంలో అనేక వాద ప్రతివాదనలు జరుగుతున్న కాలంలోనే, కేంద్ర ప్రభుత్వం 2023లో ఇదే తరహాలో నియామక ప్రక్రియ ఆలస్యం చేసింది. దీంతో కొంతమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోకి అనివార్యంగా నెట్టివేయాల్సి వచ్చింది. అయితే వారికి పాత పెన్షన్‌కు అవకాశం కల్పిస్తూ మెమో నంబర్ 57/5 కేంద్రం విడుదల చేసింది. దీంతో పాత పెన్షన్‌ను కొంతమందికి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఇదే సమస్యను ఎదుర్కొంటున్న 2023 ఉద్యోగులకు ఇన్నాళ్ల తర్వాత హైకోర్టు న్యాయం చేసింది. పాత పెన్షన్‌నే అమలు చేయాలని మొన్న తన తుది తీర్పును వెలువరించింది. దీంతో ఉద్యోగులకు పెన్షన్ పథకం నిర్ధారించే సందర్భంలో ఆ ఉద్యోగి నియామక నోటిఫికేషన్ తేదీలనే పరిగణించా లని ఈ తీర్పుతో కోర్టు స్పష్టతను ఇచినట్లయింది. ఈ తీర్పు వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది వేల మంది ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూరుతుంది. దీనివలన కేంద్ర ప్రభుత్వం అజమాయిషీలో పనిచేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం నిర్వహణా సంస్థ ఎన్‌పీఎస్, ఎన్ఎస్‌డీఎల్ నుండి, ప్రభుత్వం, ఉపాధ్యాయుల భాగస్వామ్య పద్ధతిలో పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి జీపీఎఫ్‌కు బదలాయించేందుకు కేంద్రం అనుమతి ఇస్తుంది. పైగా ఇన్ని వేల మంది ఉపాధ్యాయులకు వారి పదిశాతం చందాకు తోడుగా ప్రభుత్వం కలిపి ఇస్తున్న పద్నాలుగు శాతం చందా డబ్బులు ఇక నుండి వీరి పేరు మీద పెన్షన్‌నిధికి జమ చేయాల్సిన అవసరం ఉండదు. ఆ మేరకు ప్రభుత్వానికి నెలకు సుమారు పదికోట్ల నుండి పదమూడు కోట్ల రూపాయల వరకూ ఖర్చు తగ్గుతుంది. ఈ విధంగా న్యాయం కోసం ఇన్నేండ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు వందల మంది ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇన్నేండ్ల తర్వాత తుది తీర్పు వెలువడటంతో రెండు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న వారి కల నెరవేరినట్లయింది.

# విస్తృత వ్యాధిగా ఊపిరితిత్తుల క్యాన్సర్

క్యాన్సర్ వ్యాధి అంటేనే భయపడతాం. క్యాన్సర్ వ్యాధికి పూర్తి చికిత్స పద్ధతులు లేవవి కంపించి పోతాం. క్యాన్సర్ వ్యాధుల్లో విస్తృతమైనదిగానే కాకుండా ప్రాణాంతకమైనదిగా ఊపిరితిత్తుల లేదా లంగ్ క్యాన్సర్‌ను గుర్తించారు. తొలుత వ్యాధి లక్షణాలు కనుపించకపోవడంతో అంతిమ దశలో నిర్ధారణ జరిగి ప్రాణాంతక దుస్థితికి చేరుతుంది. ఊపిరితిత్తుల క్యాన్సర్ పట్ల అవగాహన కొరవడడం, ఆలస్యంగా రోగ నిర్ధారణ జరగడం, నివారణ మార్గాలను ప్రచారం చేయడం, ఈ వ్యాధి పట్ల పలు అపోహలు చక్కర్లు కొట్టడంతో దీని పట్ల సంపూర్ణ కనీస జ్ఞానం కలిపించడానికి ప్రతి ఏట 01 ఆగష్టు రోజున "ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం (వరల్డ్ లంగ్ క్యాన్సర్ డే)" పాటించడం 2012 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినం - 2025 ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఊపిరితిత్తుల కణజాలం అపరిమితంగా, నియంత్రణ కోల్పోయి పెరడంతో గడ్డలు ఏర్పడడాన్ని లంగ్ క్యాన్సర్ అని పిలుస్తూ, ఈ గడ్డలు ఇతర శరీర భాగాలకు వ్యాపించడం కూడా గమనించారు. ప్రపంచవ్యాప్తంగా పలు రకాలైన క్యాన్సర్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్లనే అధిక మరణాలు నమోదు అవుతున్నాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధికి ప్రధాన కారణం స్మోకింగ్ లేదా పొగ తాగడాన్ని గుర్తించారు. ఫస్ట్ హాండ్ లేదా సెకండ్ హాండ్ స్మోకింగ్ లేదా ప్రత్యక్ష, పరోక్షంగా పొగ తాగడంతో పాటు పలు ఇతర కారణాల వల్ల కూడా లంగ్ క్యాన్సర్ రావచ్చు. దీర్ఘకాలం పాటు కలుషిత గాలి పోల్చడం, పని ప్రదేశంలో ఆజ్‌బెస్టాస్/డిజిల్/సిలికా/ఆర్సనిక్/రెడాన్ వాయువులను పీల్చడం, జన్యుపరంగా తల్లితండ్రుల నుంచి పిల్లలకు సోకడం లాంటి కారణాలతో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ రావచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల్లో దగ్గు, ఛాతి నొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శ్వాస ఆడకపోవడం, దగ్గినపుడు రక్తం పడడం, అలసిపోవడం, బలహీనత, గొంతు బొంగురు పోవడం లేదా కర స్వరం మారడం, మెడ వాపు, ఎముకల నొప్పి, న్యుమోనియా, బ్రాంకైటిస్ లాంటి పలు రోగ లక్షణాలు బయట పడతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఎక్స్-రే, సిటీ స్క్యాన్, పిఈటి-సిటీ స్క్యాన్, బ్రాంకోస్కాపీ, బయాప్సీ, స్పూటమ్ సైటాలజీ లాంటి పరీక్షలు చేస్తారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స మార్గాల్లో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథేరపీ, ఇమ్యూనోథెరపీ, పలు అత్యాధునిక డిజిటల్ టెక్నిక్స్‌ను వినియోగిస్తున్నారు. పొగ తాగడం ప్రధాన కారణంగా గుర్తించబడిన ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి పొగ తాగని వ్యక్తులకు కూడా రావచ్చు. పొగ తాగడమనే దురవాటుకు దూరంగా ఉండడంతో పాటు త్వరగా తొలి దశలోనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, కలుషిత గాలి పేల్చకుండా చూసుకోవడం, పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. తొలి దశలో గుర్తించి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధిని చికిత్సతో నయం చేయవచ్చు. వ్యాధి నిర్ధారణ అయిన సందర్భంలో తగిన చికిత్సలు తీసుకోవాలి. క్యాన్సర్ అంటే సత్వర మరణం కాదని, క్యాన్సర్‌కు కూడా చికిత్స ఉందని ధైర్యంగా ఎదుర్కొని వైద్యం చేయించుకోవాలి.

# చరిత్రను తిరగరాసిన దివ్య

ప్రతి తరానికీ ఒక చరిత్ర ఉంటుంది. కొన్ని చరిత్రలు కాలగతిలో మిగిలిపోతాయి, మరికొన్ని తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. 2025 జులై నెలలో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ సాధించిన విజయం భారత చెస్ చరిత్రను తిరగరాసింది. ఫిడే మహిళల ప్రపంచ కప్‌ను గెలిచి, ఆమె కేవలం క్రీడాకారిణిగా కాకుండా, భారత మహిళా చెస్‌కు ఓ కొత్త శకాన్ని లిఖించిన నేతగా నిలిచారు. ఈ విజయం కేవలం ఒక స్పోర్ట్ టైటిల్ కాదు. ఇది ఒక దేశం పట్ల, ఒక కల పట్ల, తనపై ఉన్న విశ్వాసం పట్ల ఇచ్చిన సమాధానం. దివ్య దేశ్‌ముఖ్ కథ ఒక వ్యక్తిగత గాథ కాదు. ఇది లక్షలాది యువతిలో వెలిగే ఆశకు రూపం. చెస్ గేమ్ మౌనంగా సాగుతుంది. ఆ బోర్డు మీద శబ్దం ఉండదు. కానీ ఆ మౌనంలో మారుతున్న గేమ్ ప్లాన్‌లు, మెదడు చురుకుదనం అంతటా కొట్టిపడతాయి. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు కూడా అలాంటిదే. బయటకు మామూలుగా అనిపించొచ్చు. కానీ ఆమె చేసినది ఒక బలమైన, అద్భుతమైన ప్రయత్నం. తన ప్రత్యర్థి, భారత చెస్ చరిత్రలో అత్యున్నత స్థాయిలో ఉన్న గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి. అంతటి అనుభవాన్ని, స్థిరతను ఎదుర్కొని, పలు రౌండ్ల తర్వాత ఫైనల్లో టై-బ్రేక్ గేమ్‌లో గెలిచి, దివ్య ప్రపంచ కప్‌ను సొంతం చేసుకుంది. ఇది మామూలు విజయం కాదు. ఇది ఒక తిరుగుబాటు. వయస్సుతో సంబంధం లేకుండా పట్టుదల ఎంత బలంగా ఉంటుందో నిరూపించిన ఘట్టం. పిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందడం ఎవరికైనా సాధ్యపడదు. దివ్య దేశ్‌ముఖ్ కథలో గణాంకాలు ఎంతో చెప్పగలవు. 7 ఏళ్ల వయసులో ఫిడే రేటింగ్ ప్రారంభం, 13 ఏట వుమెన్ ఇంటర్నేషనల్ మాస్టర్, 15 ఏట వుమెన్ గ్రాండ్ మాస్టర్, 2025లో ప్రపంచ కప్ విజయం, గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధన. కానీ ఈ గణాంకాల వెనుక ఉన్న కన్నీళ్లు, కడుపు మంట, కలపై ఉన్న నమ్మకం చెప్పడానికి సంఖ్యలు చాలవు. ఆమె కథ మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టే ప్రతీ సాధారణ పిల్లవాడి కథ. పాఠశాల ముగిసిన వెంటనే చెస్ బోర్డు ముందు గంటల తరబడి కూర్చునే జీవితం. ఓటమి అన్నప్పుడు కన్నీళు తడిపే గడ్డ. విజయం దగ్గర లోపాలు కనిపించి మరింతగా శ్రమించాల్సిన స్థితి. తల్లిదండ్రుల త్యాగం – ఆర్థికంగా, మానసికంగా ఇవన్నీ కలిసే గమ్యం సాధ్యమైంది. చెస్ బోర్డు మీద ఆమె వేసిన ఒక్కో ఎత్తుగడ ఆమె అంతర్గత విశ్లేషణకు, వ్యూహం బలానికి నిదర్శనాలు. ఫైనల్లో ప్రత్యర్థి ఒక దిగ్గజం అయినా, దివ్య భయపడలేదు. ఆమె ఆటలో దూకుడు ఉన్నా, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించింది. సూటిగా, ఒత్తిడిని అవకాశంగా మలచుకునే తత్వాన్ని చూసినప్పుడు ఆమె గురువు శ్రీనాథ్ ఎందుకు 'ధోనీ తరహా క్లచ్ ప్లేయర్' అన్నారో అర్థమవుతుంది. ఈ ఒక్క గెలుపు చెస్ బోర్డు వరకు పరిమితం కాదు. ఇది భారత మహిళా క్రీడాకారిణుల అభివృద్ధికి ఉదాహరణగా, తరతరాల ఆశలలో సరికొత్త పుటగా, సామాజిక అడ్డంకులను చెరిపేసే నిదర్శనంగా మారుతుంది. భారతదేశంలో చెస్‌కు ప్రాచీన చరిత్ర ఉంది. కానీ మహిళల రంగం లో ఒక పరిమిత స్థాయివరకు మాత్రమే విజయాలు నమోదయ్యాయి. కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి వంటి పేర్లు ఒక తరం ఆకర్షణగా నిలిచినా, ఇప్పుడు దివ్య దేశ్‌ముఖ్ వంటి యువతరపు ప్రతిభ కొత్త శక్తిగా మారుతోంది. ఇది సామర్థ్యాన్ని గుర్తించే సమాజానికి సంకేతం. ఈ గెలుపు ద్వారా మాత్రమే కాకుండా, దివ్య చూపించిన క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే తత్వం, టెక్నికల్ లోతు –ఇవన్నీ ఇప్పుడు భారత మహిళల చెస్‌కు ఒక కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇస్తున్నాయి. ఇది వ్యక్తిగత గెలుపును సామూహిక విజయంగా మార్చే అవకాశం. ఇలాంటి అద్భుత గెలుపును ప్రభుత్వాలు, కార్పొరేట్ రంగాలు మరింత శ్రద్ధగా పరిశీలించాల్సిన సందర్భాలు. ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గర్వించేలా చేయగలగడం అంటే, అది వ్యక్తిగత ప్రతిభ మాత్రమే కాదు. మరింత మంది దివ్యల కోసం ప్రణాళికలు, పెట్టుబడులు, శిక్షణ కేంద్రాలు, స్పాన్సర్ షిప్‌లు ఇప్పుడే మొదలుకావాలి. దివ్య దేశ్‌ముఖ్ విజయం ఆటలోనే కాదు, క్రీడా మౌలిక వసతులలో పెట్టుబడి పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేసే ఘట్టం. దివ్య దేశ్‌ముఖ్ గెలుపు మనం గర్వపడాల్సిన విషయం మాత్రమే కాదు. మనం ఆలోచించాల్సిన విజయం. ఏ సాధనా వృథా కాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పట్టుదల ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని ఆమె నిరూపించారు. ఆమె విజయగాథ తెల్లబోర్డుపై నల్లపావులతో నడిచిన తత్వజ్ఞాన పాఠం. అటువంటి ప్రేరణలు ఒక్కొక్కసారి దేశం దిశను మారుస్తాయి. మన కళ్ల ముందే మారుతున్న భారత చెస్ చరిత్రలో, దివ్య దేశ్‌ముఖ్ పేరు ప్రేరణ పుస్తకాల్లో తప్పకుండా ఉంటుంది.

# తల్లిపాలకు మించిన ఆహారం లేదు

పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి. నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యామ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం. తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్థం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామంది శిశువులకి తల్లిపాల రుచి అందడం లేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించకుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం. తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్యామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు. ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్ధక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు... పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు – పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది. తల్లి పాలకు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. తల్లి ఒడిలో బిడ్డ ఉన్నందున బిడ్డ చాలా అనుకూలమైన స్థితిలో ఉంటుంది. తల్లి బిడ్డల మధ్య బాంధవ్యం పెరుగుతుంది. అలాగే తల్లికి కల లాభాలలో తల్లిపాలు ఇచ్చినందు వలన తల్లికి ప్రసవానంతర సమయంలో బరువు తగ్గుటకు దోహద పడుతుంది. మానసిక వత్తిడిని తగ్గించి బాలింత దశలో రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ లాంటివి రాకుండా స్త్రీని కాపాడుతుంది. ఎంత ఎక్కువ కాలం తల్లి బిడ్డకు పాలు ఇస్తే అంత మంచిది. వ్యాధులు నుండి అంతే ఎక్కువ కాపాడుతుంది. ఆవు లేక గేదె పాలు తీసుకున్న పిల్లలు ఎక్కువ అలర్జీ సమస్యలకు గురి అవుతారు.

# జీవశాస్త్ర పితామహులు భార్గవ

పుష్ప మిత్ర భార్గవ ( ఫిబ్రవరి 22, 1928 – ఆగష్టు 1, 2017) (పి.ఎం.భార్గవ) భారత దేశపు అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో ఒకరు. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి) వ్యవస్థాపక డైరెక్టర్. భారత దేశంలో ఆధునిక జీవశాస్త్రం వాస్తుశిల్పిగా ప్రసిద్ధి చెందారు. భారత దేశంలో బయోటెక్నాలజీ రంగంలో మార్గదర్శకుడు మరియు "జెనెటిక్ ఇంజనీరింగ్" అనే పదాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తులలో ఒకరు. 70 వ దశకంలో బయో టెక్నాలజీ విభాగం ఏర్పాటులో భార్గవ కీలక పాత్ర పోషించారు. ఆయన హైదరాబాదులో మెడికల్ అవేర్ మరియు రెస్పాన్సిబుల్ సిటిజన్స్ ఛైర్మన్ కూడా. భార్గవ 1928 ఫిబ్రవరి 22 న అజయ్మేరు ( రాజస్థాన్ ) లో ఒక మధ్య తరగతి కుటుంబంలో, వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడైన రామ్ చంద్ర భార్గవ, గాయత్రి భార్గవ దంపతులకు జన్మించారు. 29ఏళ్ళప్రాయంలో కుటుంబం వారణాసికి మారగా, నేరుగా తొమ్మిదవ తరగతికి నేరుగా బెసెంట్ థియోసాఫికల్ స్కూల్లో చేరారు. పాఠశాల తర్వాత, అతను ఆ సమయంలో ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తమ సంస్థలలో ఒకటైన క్వీన్స్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. 1944 లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తో బీఎస్సీ, 1446లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ అలాగే 1949 లో 21 సంవత్సరాల వయస్సులో సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీ హెచ్ డీ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి 1950 నుంచి 1953 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఐఐసీటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో పరోశధకుడిగా పనిచేశారు. తర్వాత 1953 నుంచి 56 వరకు అమెరికా వెళ్ళి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ విస్కానిసన్, మెడిసన్‌లో ప్రఖ్యాత శాస్త్రవేత్త హెడెల్ బర్గర్‌తో కలిసి విస్తృతమైన పరిశోధనలు చేశారు. 1956– 57 వరకు లండన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చ్‌లో పనిచేసి, 1977లో ఇండియాకు వచ్చి తిరిగి హైదరాబాద్‌లోని సెంట్రల్ లాబొరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌లో చేరారు. తర్వాత ఐఐసీటీలో పనిచేస్తూనే, ఆధునిక జీవశాస్త్ర విభాగాలలో పరిశోధన సంస్థ అయిన హైదరాబాద్ సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీని స్థాపించారు. 1977 ఏప్రిల్ 1 న అది సెమీ అటానమస్ కేంద్రంగా స్థాపించ బడింది. 1990 లో డైరెక్టర్ పదవి నుంచి రిటైర్ అయ్యారు. భార్గవ యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీలలో పనిచేశారు. 50 కి పైగా దేశాలలో పర్యటించారు. భార్గవ భారత ప్రభుత్వ విధానాల గురించి బాగా తెలిసిన వ్యక్తి. నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో వైస్ ఛైర్మన్ పదవిని పొందారు. జాతీయ భద్రతా సలహా మండలిలో సభ్యుడిగా, భారత ప్రభుత్వ జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీలో భారత సుప్రీంకోర్టు నామినీగా పనిచేశారు. భార్గవ చాలాకాలంగా సైన్స్ మరియు హేతుబద్ధతను ప్రోత్సహించడంలో, మూఢనమ్మకాలను వ్యతిరేకించడంలో పాలు పంచు కున్నారు. 1946 లో శాస్త్రవేత్తల ట్రేడ్ యూనియన్‌గా స్థాపించబడిన అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియాతో సంబంధం కలిగి ఉన్నారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణలో భారతదేశ పౌరుల ప్రాథమిక విధిగా శాస్త్రీయ స్వభావాన్ని పొందు పరచడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మాలిక్యులర్ బయాలజిస్ట్ గా ఆయన అందించిన సేవలకు గాను 1986లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. భార్గవ 100 కి పైగా జాతీయ మరియు అంతర్జాతీయ గౌరవాలు, పురస్కారాలను అందుకున్నారు. భార్గవ వేలాది ఉపన్యాసాలు ఇచ్చారు. 550 కి పైగా ప్రముఖ వ్యాసాలు, ఆరు పుస్తకాలు రాశారు. 125 కి పైగా శాస్త్రీయ పత్రాలను ప్రచురించారు. హైదరాబాదు లోని ఉప్పల్‌లోని ఐదు అంతస్తుల నివాసంలో ఒక అంతస్తును పరిశోధన శాలకు, మరో అంతస్తును లైబ్రరీకి కేటాయించారు. ఇటీవల వరకూ ఆయన అనేక ఫార్మా కంపెనీలకు సలహాదారుగా పని చేశారు. ఆయన సంభవన ట్రస్ట్, భోపాల్, మరియు ప్రాథమిక పరిశోధన, విద్య మరియు అభివృద్ధి సంఘం, న్యూఢిల్లీలో 2005 మరియు 2007 మధ్య నేషనల్ నాలెడ్జ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశ వ్యాప్తంగా అసహనం, దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తూ..

2016లో పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్టు ప్రకటించారు. భారత ప్రభుత్వం విశ్వ విద్యాలయాలలో అకడమిక్ కోర్సులను ప్రవేశపెట్టాలని మరియు జ్యోతిషశాస్త్రంలో సైన్స్ డిగ్రీలను అందించాలని నిర్ణయించుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వ్రాతపూర్వక పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సిన్హా ఈ మెరిట్‌లెస్ పిటిషన్‌ను కోర్టుకు తీసుకు వచ్చినందుకు ఎలాంటి శిక్షా ఖర్చులు విధించలేదు. భార్గవ కూడా సుప్రీం కోర్టులో సంబంధిత మంత్రిత్వ శాఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా సవాలు చేశారు. దీనిని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చింది. పదవులు చేపట్టడానికి ఎప్పుడూ భయపడని, అధికారానికి ఎప్పుడూ తలవంచని, నచ్చని విషయాలను వ్యతిరేకించే వ్యక్తిత్వం ఉన్న పుష్ప మిత్ర భార్గవ ఆగష్టు 1, 2017 న హైదరాబాదులో మరణించారు.

# దేవాలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విరాళం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు గ్రామ చరిత్రకు ఆనవాలుగా ఉంటాయని అట్టి దేవాలయాలు అభివృద్ధి చెందితేనే గ్రామంలో శాంతి మానసిక ప్రశాంతత పెంపొందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధికి ధనవంతుడు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని చెప్పారు. వెల్దండ మండలం కుందారం తండా శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు అభివృద్ధి చెందితేనే ఆధ్యాత్మికత పునఃజన్మిస్తుందని, కుందారం తండా దేవాలయ అభివృద్ధికి గత పర్యటనలో రూ. 2,50, 000 విరాళం ఇస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్ ను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహప్రతిష్ఠాన చేస్తున్న సందర్భంగా, రెండో విడతగా ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్ ను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో కుందారం తండా ప్రజలందరు పాడిపంటలతో సుఖసంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని అన్నారు. దేవాలయ అభివృద్ధికి అడిగిన వెంటనే రూ. 2,50,000 లు సహకారం అందించి దేవాలయ నిర్మాణానికి తోడ్పాటునందించినందుకు కుందారం తండా తరుపున సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, వారి స్వామి వారి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో.దేవాలయ కమిటీ సభ్యులు,మాజీ ఎంపీటీసీ గన్య నాయక్, మాజీ సర్పంచ్లు సవేందర్, లోక్య నాయక్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మోతిలాల్, భగ్య, లోకేష్, సొమ్లా, శంకర్, నవీన్, సురేష్, ప్రవీణ్, మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ లో లంబాడీలకు గుర్తింపు లేదు: దశరథ్ నాయక్



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్): కాంగ్రెస్ ప్రభుత్వంలో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. లంబాడీలకు జరిగిన అన్యాయం గురించి లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు పలువురు నాయకులను కడ్తాల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, మోతిలాల్ నాయక్, కిషన్ నాయక్, చందర్ నాయక్, కిషన్ నాయక్, భిక్య నాయక్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలు.. సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**– రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి**

**– కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి**



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: కల్వకుర్తి డివిజన్ పరిధిలోని గ్రామాలతో పాటు కల్వకుర్తి పట్టణ ప్రజలకు సైబర్ నేరాలు.. సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత గురించి అవగాహన కల్పించాలని కల్వకుర్తి డిఎస్పి వెంకట్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను, కేసు ఫైల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలో రాత్రి వేళల్లో దొంగతనాలను అరికట్టేందుకు పకడ్బందీగా పెట్రోలింగ్ చేపట్టాలని సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి లకు సూచించారు. పాత నేరస్తులపై నిఘా పెంచాలని చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. పోలీసులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ విధుల పట్ల ఏకాగ్రత కలిగి ఉండాలని సిబ్బందికి చెప్పారు. ఏఎస్సై లు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

# చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా యాదవ సంఘం నాయకులు



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి: ఇటీవల అంబటిపల్లి గ్రామానికి చెందిన సింగినేని మల్లేష్ యాదవ్ కూతురుని ప్రైవేట్ స్కూల్ బస్ చేసిన తప్పిదం వల్ల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న యాదవ్ సంఘం నాయకులు గురువారం రోజు సింగినేని మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్ మాట్లాడుతూ సింగినేని మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ నాయకులు బోయిని రాజయ్య యాదవ్, కోదారి చిన్న మల్లయ్య యాదవ్, మలహార్ మాజీ ఎంపిపి ఏదండ్ల రామన్న యాదవ్, పోలినేని అశోక్ యాదవ్, మహాదేవపూర్ మండల గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, చల్ల ఓదెలు యాదవ్, మరియు యూత్ మాజీ అధ్యక్షుడు పిడుగు బాపు యాదవ్, పర్వనేని నగేష్ యాదవ్, కాట్రేవుల నవీన్ యాదవ్, అప్పాల ఐలయ్య యాదవ్, పర్వేనేని ఐలయ్య యాదవ్, మారవేనా రాజశేఖర్, అంబటిపల్లి యాదవ సంఘం అధ్యక్షులు, కాట్రేవుల మల్లేష్ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, ములకల రాకేష్ యాదవ్, ఆది యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**– మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు టి.ప్రేమ్‌గౌడ్**



31గండిపేట్03: గండిపేట్(క్రైం మిర్రర్): అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని వినాయకనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు సాంక్షన్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఈ రోడ్డు పనులను నాయకులు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోని అధికారులతో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు. ఆయన చొరవతో నిధులు మంజూరు చేయిస్తు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నాహుల్లా, లక్ష్మారెడ్డి, అనిల్, ఖలీల్, అంజిగౌడ్, అనిల్, యంజల శేఖర్ నేత, బాలకృష్ణగౌడ్, శ్రీకాంత్, యాదగిరి, గోపి, బాబురావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకై..

**– కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష**

**– నిరాహార దీక్ష పోస్టర్ను ఆవిష్కరించిన జాగృతి నాయకులు**



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీఆరేఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇందిరా పార్క్ వద్ద ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల పాటు చేపట్టబోయే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ సమన్వయకర్త విజేందర్ సాగర్ అన్నారు గురువారం కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కు ముందు ఉమారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఆడినెన్ తీసుకువచ్చి మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తామని చెప్తున్నారు తప్ప బీసీలకు రిజర్వేషన్ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎందుకు ఆమోదింప చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టబోయే నిరాహార దీక్షకు అన్ని కుల సంఘాల మద్దతు కూడా కడుతున్నట్లు ఆయన తెలిపారు. దీక్ష కు నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్, నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని మేధావులు, కవులు, బిసి సంఘాల మద్దతు ఉందన్నారు. 72 గంటల పాటు నిరాహార దీక్షకు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పూర్తి మద్దతును ప్రకటించడం జరిగిందన్నారు. సమావేశంలో తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా మహిళా కన్వీనర్ చిలుక మంజుల రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల మంజుల శ్రీనివాస్ నేత, జాగృతి జిల్లా నాయకురాలు సుశీల ఈశ్వరయ్య, అనిల్, శేఖర్ గౌడ్, శ్రీరాములు సాదిక్, పార్వతి సాగర్, అనీషా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ 49వ వ్యవస్థాపక దినోత్సవం

31గండిపేట్02: గండిపేట్(క్రైం మిర్రర్): భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) వారి భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ(ఐఐఓఆర్) 49వ వ్యవస్థాపక దినోత్సవం ఆగస్టు 1వ తేదీన రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో జరుపుకోనున్నట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మాథుర్ తెలిపారు. ఈ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమానికి ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్(క్రాప్ సైన్స్) డాక్టర్ డి.కె.యాదవ అధ్యక్షతన వహించనున్నారు. విశిష్ట అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్(నూనె గింజలు, పప్పు దినుసులు) డాక్టర్ సంజీవ్‌గుప్త, హెల్ ఇండియా చైర్మన్ ఎండి కుల్దీప్‌సింగ్, ఐసీఏఆర్%–%ఏటిఏఆర్ఐ(జోన్%–%6) డైరెక్టర్ డాక్టర్ కదిరి వేల్ గోవిందస్వామి, ఎంపియూఏటీ ఉదయపూర్ పూర్వ విస్తరణ విభాగ అధిపతి డాక్టర్ ఇంద్రజిత్‌మాథూర్ పాల్గొని తమ సందేశాలు అందించనున్నారన్నారు. కావేరి విశ్వవిద్యాలయ ప్రస్తుతం ఉపకులపలతి, పిజేటిఏయూ పూర్వ ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్‌రావు ముఖ్య అతిథిగా వ్యవసాయ వనరుల యాజమాన్యంలో నూతన సాంకేతికత అనే అంశంపై వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థలో విశేష ప్రతిభ కనబరిచిన సైంటిస్టులకు, టెక్నికల్, అడ్మినిస్ట్రేటి విభాగ ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నారు. అంతేకాక నూనెగింజల సాగులో నూతన అవిషకరణలను అందిపుచ్చుకుని ఆధునిక సాగు పద్దతుల్లో ప్రతిభ చూపిన రైతు సోదరులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐవోఆర్‌లో ఏబీఐసీ ద్వారా ఇంక్యుబేట్ కానున్న వివిధ ఔత్సాహిక అంకుర సంస్థలతో అవగాహనా ఒప్పంద పత్రాలు మార్చుకోవనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని వివిధ ఐసీఏఆర్ పరిశోధన సంస్థల డైరెక్టర్స్‌తో పాటుగా వ్యవసాయ, అనుబంధ రంగ అధికారులు ఈ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంలో పాలు పంచుకోనున్నారన్నారు. సంస్థ పూర్వ ఉద్యోగులు, సాంకేతిక సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున ఐసీఏఆర్%–%ఐఐవోఆర్, 49వ వ్యవస్థాపక దినోత్సవం సంబరాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# వెల్దండ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని.. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ ఆదేశించారు. ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదల తో పాటు చర్యలు ఉంటాయన్నారు. అనంతరం కోట్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో డీఈవో మాట్లాడుతూ.. ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు.

ఇందులో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

# ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబా



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాను రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ నియమించారు. హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ బాజీ బాబాకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా పనిచేసిన బాజీ బాబాను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని యువకుడిగా ఉత్సాహవంతుడిగా ప్రస్తుత రాజకీయాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న బాజీ బాబా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీలో చేరటం మరియు కీలక బాధ్యతలు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో ముస్లిం లీగ్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టాలని అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిరంతరం వారి పక్షాన ఉండి పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా షేక్ బాజీ బాబా మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఐయుయంల్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా జిల్లాల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# భారతీయ యోగా సంస్థాన్ ప్రకాశలాల్ జీకి నివాళులు



31గండిపేట్04 గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ నేతాజీ పార్కులో జీవించు జీవింపజేయు అనే నినాదంతో ప్రతి రోజు ఉదయం ఉచిత యోగా సాధన చేయిస్తామని యోగా టీచర్ బి.సుగుణ తెలిపారు. ఒక దీపం లక్షలాధి జీవితాలకు వెలుగుని ప్రసాదిస్తూ వారి జీవితాల్లో ప్రకాశాన్ని నింపడమే యోగా సెంటర్ ముఖ్య ఉద్దేశమని సంస్థాన్ వ్యవస్థాపకుడు దివంగత ప్రకాశలాల్ జీ16వ వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సంందర్భంగా సంస్థ సభ్యులు సద్గురు ప్రసిడెంట్ మంజు అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. నూకరాజు, విజయసింహ, మహాజన్, ఉష తదితరులు యోగా సాధకులు పాల్గొని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి రోజు సంస్థ ఆధ్వర్యంలో నిస్వార్థ సేవతో ముందుకు నడిపించడమే తాము ఆయనకు అర్పించే నిజమైన నివాళిగా భావిస్తున్నామన్నారు. 4000 మంది పైగా సాధాక్స్‌తో భారతీయ యోగా సంస్థ ప్రస్తుతం సేవా భావంతో ఉచితంగా యోగా నేర్పిస్తుందన్నారు. ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ట్రైనర్ సుగుణ తెలిపారు. యోగా పరిపూర్ణ సాదకుడిగా నేర్చుకోని వారు కూడా సేవాభావంతో సంస్థ ఆశయాలను విజయవంతంగా ముందుకు కొనసాగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ్ కిషన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు..హైదరాబాదులోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన గోలి శ్రీనివాసరెడ్డి ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫుడ్ కమిషన్ వ్యవహారాలతో పాటు పలు విషయాలపై చర్చించినట్లు గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, గోవర్ధన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో 8వ వార్షికోత్సవం



కోదాడ జులై 31 ( క్రైమ్ మిర్రర్ ): కోదాడ: మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం మూడో వార్డులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ఎనిమిదో వార్షికోత్సవం గురువారం భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమాలను నిర్వహించారు దేవాలయ కమిటీ ట్రస్ట్ వారు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం దాతల సహకారంతో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# ఐఐటీ పేద విద్యార్థులకు కత్రం విద్య చేయూత ద్వారా ఆర్థిక సహాయం.




అనంతగిరి : జూలై 31 ( క్రైమ్ మిర్రర్ ): కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తన ట్రస్టు ద్వారా అదే గ్రామానికి చెందిన నెమ్మాది శ్రావ్య గురుకుల లో చదువుకుంటూ ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో సీటు పొందారు కాగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక స్తోమతతో చదువు భారంగా మారడంతో విషయాన్ని తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినికి ఐఐటి పూర్తయ్యే వరకు బాధ్యతను తమ తీసుకొని విద్యార్థిని తల్లిదండ్రులకు మొదటి సెమిస్టర్ కు రూ.45వేలు చెక్కును అందజేశారు. అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన భాను సంజీవ్ ఎన్ఐటిలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కత్రం విద్య చేయుత ద్వారా రెండు సెమిస్టర్స్ కి సంబంధించి రూ.90వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తరం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కిష్టాపురం,మొగలాయి కోట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




31గండిపేట్01: గండిపేట్(క్రైం మిర్రర్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా 4వ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ మధుసూధన్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో భాగస్వామ్యం కావాలి

**– బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**





31గండిపేట్06, గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో భాగస్వాములు అవ్వాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా డాన్ బాస్కో స్కూల్‌లో తడి, పొడి, హానిక చెత్తపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి చెత్తతో కంపోస్టు ప్రక్రియ దాక్వరా సేంద్రీయ ఎరువు తయారు చేసి మొక్కలకు వేయడం, పోడి చెత్త నురి సైకిల్ చేసి రియూస్ చేయడం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విషయం ఇంట్లో తల్లిదండ్రులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాథన్, డైరెక్టర్ శరత్, జి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు శరీర ధారుఢ్యానికి దోహదం

**– నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి**





31గండిపేట్07, గండిపేట్(క్రైం మిర్రర్): క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కమీషనర్ ఆదేశాల మేరకు నార్సింగి మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా అన్ని విభాగాల సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. మొత్తం నాలుగు టీమ్‌లుగా డివైడ్ చేసి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను వట్టినాగులపల్లిలో ఉన్న అర్బన్ క్రికెట్ ప్లే గ్రౌండ్‌లో జరిపగా కమీషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. నాలుగు టీమ్‌లకు గాను లాస్ట్ టీం ఫైనల్‌కు రెండు టీమ్‌లు మేనేజర్ నాగేంద్రబాబు టీం, డిఈ నరేష్‌కుమార్ టీమ్‌లు ఫైనల్స్‌కు చేరాయి. ఇందులో మేనేజర్ నాగేంద్రబాబు టీమ్ విజయం సాధించగా డీఈ నరేష్ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా టీమ్‌కు ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ 4వ వార్షికోత్సవం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ కార్పొరేషన్ అయోధ్య నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆలయంలో గణపతి హెూమం, చండీ హెూమం నిర్వహించి విచ్చేసిన భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఇంద్రావతి రవి నాయక్, చెవ్వ శ్రవణ్, పల్లె జంగయ్య గౌడ్, ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మాదరి శ్రీనివాస్, కళ్లెం వెంకటరెడ్డి, జానయ్య, మూర్తి, టింకు, కూర రమేష్, కిరణ్, రాజేష్ రెడ్డి, తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రలో కప్పాటి పాండురంగారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ప్రారంభించిన జనహిత పాదయాత్రలో మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డితో పాటు సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, సభావట్ గణేష్ నాయక్,కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి, వుండల బాబూరావు, ఎగ్గిడి కృష్ణ మహేందర్ తదితరాలు పాల్గొన్నారు.

# మూడో నేత్రాలను బాగు చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలి

**– భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్**



31గండిపేట్05, గండిపేట్(క్రైం మిర్రర్): నేరాలను నియంత్రించడంలో ముఖ్యభూమిక పోషించే నిఘా నేత్రాలు పని చేయకపోవడంతో ప్రజాధనం దుర్వినియోగంగా మారిందని భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ అన్నారు. ఈ మేరకు సీసీ కెమెరాలను బాగు చేయాలని కోరుతూ మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాల వివరాలను పరిశీలించడం, దొంగతనాలను పసిగట్టడం, నేర చరితులను కనిపెట్టడం వంటి కీలక సమాచారిన్ని కనుగోనే పాత్ర సీసీ కెమెరాలు చాలా కీలకం అన్నారు. దాదాపు ఒక కోటి ఇరవై లక్షలు వెచ్చించి మణికొడలో సీసీ కెమెరాలను బిగించడం జరిగిందని తెలుస్తుంది. వాటిని ఒక సంవత్సరం పాటు పర్యవేక్షణ గావించడం తత్‌పర్యంతరం ఈ సీసీ కెమెరాల పర్యవేక్షణ చేసే నాధుడు లే ఎండకు ఎండి వానకు తడిసి గమ్మున ఎక్కడివక్కడ పడి ఉండడం జరిగిందన్నారు. గోల్డెన్ టెంపుల్ వద్ద వేణుగోపాల్ వారి ఇద్దరు పిల్లలను పాఠశాలకు వదలడానికి వెళ్ళి వస్తున్న సందర్భంగా ఆటో ద్వారా ప్రమాదం జరిగి గాయాలకు గురైయ్యారని, మూడు రోజుల క్రితం సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి పైపులైన్ రోడ్డులో జరిగిన ప్రమాదం చేసిన కారకులను పసి కట్టడానికి స్థానిక పోలీసులు నానా ఇబ్బందులకు ఉగరవుతున్నారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణ నిమిత్తం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందే లక్ష్మణ్‌రావు, కందాడ ప్రవీణ్, తిరుపతి, కిరణ్, బాబురావు, వేణుగోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

# ఎట్టకేలకు లభ్యమైన చిరుత పులి

**– మంచిరేవుల ట్రెక్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన బోన్‌లో చిరుత లభ్యం**

**– ఊపిరి పీల్చుకున్న అధికారులు, ప్రజలు**





31గండిపేట్08, గండిపేట్(క్రైం మిర్రర్): గత 25 రోజులుగా నార్సింగి ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత పులిని అటవీ శాఖ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల ట్రెక్ పార్కులో ఏర్పాటు చేసిన బోన్‌లో చిరుత కోసం ఒక మేకను ఏరగా వేసి ఉంచడంతో దానిని తినేందుకు వచ్చిన చిరుత పులి చిక్కింది. బుధవారం రాత్రి చిరుత బోన్‌లో పడడం జరిగింది. ఈ మేరకు గురువారం ఉదయం బోన్‌లను పరిశీలించేందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వెళ్లి చూసే సరికి చిరుత పులి బోన్‌లో చిక్కుకోని అరుస్తూ కనిపించింది. గత కొన్ని రోజులుగా చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నించిన అధికారులు, సిబ్బంది చిరుత చిక్కడంతో ఊపిరి పీల్చుకున్నారు.

**ప్రత్యేక బృందాలు, సీసీ కెమెరాలు, బోన్‌ల ఏర్పాటుతోనే సాధ్యం...**

ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, బోన్‌లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి గట్టి నిఘాను పెట్టి 24 గంటల పాటు వాటిని క్షుణంగా పరిశీలించారు. హిమాయత్‌సాగర్ పక్కనే ఉన్న వన మూలికలో జూలై 9వ తేదీన చిరుత పులి ఆనవాళ్లు ఉన్నట్లు సమాచారం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. చిరుత ఆనవాళ్ల కోసం వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు చిరుత కోసం వేచి చూసిన ఏ కెమెరాలో చిరుత దృశ్యాలు రికార్డు కాలేదు. అనంతరం వ్యాస్‌నగర్‌లోని గ్రేహౌన్స్ క్యాంపస్‌లో వెళ్లిందని డీఎస్‌పీ జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు అక్కడకు వెళ్లి అధికారులు సమీక్షించారు. చిరుత అడుగులు తదితర వాటిని క్షుణంగా పరిశీలించి చిరుత ఆనవాళుగా గుర్తించారు. అక్కడ కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘాను పెంచడం జరిగింది. ఈ మేరకు చిరుత పులి ఆనవాళ్లు సీసీ కెమెరాలో రికార్డు కావడం అధికారులు గమనించి నిర్ధారణకు వచ్చారు. అక్కడే ఉన్నట్లు పక్కాగా నిర్ధారించుకోని చిరుతను పట్టుకునేందుకు నాలుగు బోన్‌లను, అందులో మేక పిల్లలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 24వ తేదీన అర్ధరాత్రి ఓఆర్ఆర్ నుంచి ఫారెస్ట్ ట్రేక్ పార్క్ వైపు వెళ్లినట్లు స్థానికులు తెలపడంతో ఉదయం వెళ్లి పాదముద్రులను పరిశీలించి నిర్ధారించుకున్నారు. దీంతో టేక్ పార్కు పరిసరాల్లో సైతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చిరుత జాడ కోసం కనుగోనేందుకు నిఘా పెంచారు. ఏడు సీసీ కెమెరాలతో పాటు ఒకటి చిరుతను పట్టుకునేందుకు బోన్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 24 గంటలు పని చేస్తూ చిరుత జాడ కోసం వెతికారు. అధికారుల వివరణ.... పులికంటే చిరుతపులి తెలివైనదని చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ ప్రిన్సిపల్ సువర్ణ అన్నారు. చిరుత ఓఆర్ఆర్‌ను రెండుసార్లు దాటిందన్నారు. ఇప్పటి వరకు ఎవరిపైనా దాడి చేయలేదన్నారు. నగరంలో చుట్టు పక్కల అటవీ ప్రాంతం అంతరించిందని అడవిలో సరైన ఆహారం దొరక్కపోతే బయటకు వస్తాయన్నారు. జంతువులు, మానవులపై ఎక్కువ దాడి చేసే అవకాశం ఉందన్నారు. ఈరోజు చిక్కిన చిరుత మగది అని 4%-%5 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. ఈ ఒక్క చిరుతకే ఇంత సమయం పట్టిందన్నారు. రాష్ట్రంలో ఇంకా చిరుతపులులు సంచరిస్తున్నాయన్నారు. కృరమృగాల దాడిలో మనుషులు చనిపోతే పది లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామన్నారు. కానీ విషం పెట్టి వాటిని చంపవద్దు అని సూచించారు. చంపితే అటవీ చట్టం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పులులు కనిపిస్తే ట్రోల్ ఫ్రీ నెంబర్ 040 232371772కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. చిరుత పులుల సంచారం పెరుగుతుందని ఫారెస్ట్ సీనియర్ ఆఫీసర్ శంకరన్ తెలిపారు. పులుల సంతానం పెరగలేదని మహారాష్ట్ర నుంచి ఎక్కువగా వస్తున్నాయన్నారు. మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల చిరుత పులులు సంచరిస్తూన్నాయన్నారు. మనుషుల మీద దాడులు చేస్తున్నాయన్నారు. గత రెండేళ్లల్లో ఏడు చిరుత పులలను పట్టుకున్నామన్నారు.

# అన్నదానం మహా పుణ్యకార్యం: నరసింహారావు



కోదాడ జులై 31 ( క్రైమ్ మిర్రర్ ) కోదాడ: సృష్టిలో అన్నదానం మహా పుణ్యకార్యమని నల్లబండగూడెం సాయి మందిర ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నారు గురువారం సాయి మందిరములో ప్రసాద్ రెడ్డి దంపతులు సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గురువారం కావడంతో మందిరములో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు హారతి సమర్పించారు ఈ సందర్భంగా దాత ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సాయి మందిరంలో అన్నదాన పుణ్యకార్యం చేయటం చాలా సంతోషంగా ఉందని సాయిబాబా నాకిచ్చిన ఈ అవకాశానికి బాబాకు రుణపడి ఉంటానని తెలిపారు అలాగే అన్నదాన కార్యక్రమాన్ని మందిరంలో నిర్వహించటానికి అనుమతి ఇచ్చిన సాయి మందిర చైర్మన్ కు ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో శరేశ్వరరావు, ముంద్రా రమేష్, శ్యాము, కొల్లూరు శేషు, దేవాలయ ప్రధాన అర్చకులు సాయి శర్మ , భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కు సన్మానం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ క్లస్టర్ 1, 2వ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధితులు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మీర్పేట్ కార్పొరేషన్ లో శాంతి భద్రతలను కాపాడాలని అట్టి విషయంలో మా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు, ధ్యాసని తిరుపతిరెడ్డి, ఇంద్రావతి రవి నాయక్, సిద్దాల శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు కీసర హరినాథ్ రెడ్డి, బీమ్ రాజ్, నీలా రవి నాయక్, గౌరీ శంకర్, చేవ్వ శ్రావణ్, స్థూల ప్రభాకర్, లత శ్రీ, రజిని, అమర్నాథ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మల్లేశం, బీజేవైఎం జిల్లా నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, తుమ్మల రమేష్, మన్నెం రవీందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, మల్లికార్జున్, గోలి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ ప్రభాకర్ చారి భాస్కర్ రెడ్డి, కోట్ల గోపాల్ ఆకుల రాజు, కార్తీక్ సాగర్ మనీష్ ముదిరాజ్, సుభాష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్ నేతలు



క్రైమ్ మిర్రర్, తుర్కయంజాల్: ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన బి.రవికుమార్‌కు తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్‌ను కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. నేరాలను అరికట్టడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీనియర్ నాయకులు మేతరి అశోక్, చందు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదుల సమస్యల పరిష్కారంకై పోరాడుదాం

**– ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్**




భువనగిరి, జూలై 31( క్రైమ్ మిర్రర్): ప్రముఖ న్యాయవాది, ఐలు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకై ఐక్యంగా పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ 2వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎండి ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, పేదలకు, ప్రజలకు చట్టపరంగా వస్తున్న సమస్యల విషయంలో వృత్తిపరంగా వారికి అండగా ఉంటూ పరిష్కారంలో ముందు బాగాన ఉన్నారని తెలిపారు. నేటికీ న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా 2019 ఎన్రోల్మెంట్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ వారు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి గౌడ్, సీనియర్ న్యాయవాదులు వి. దామోదర్ రెడ్డి, నాగారం అంజయ్య, ఎం.ఏ రహీం, జి. బాబురావు పాల్గొని మాట్లాడగా పి. లింగారెడ్డి, కేశవరెడ్డి, నరసింహ యాదవ్, విద్యాసాగర్, గోద వెంకటేశ్వర్లు, ఎండి. నేహాల్, రేణుక, యం. చంద్రశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బోనాల పండుగ ఉత్సవాలు



సంస్థాన్ నారాయణపురం,జూలై 31(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో తెలంగాణ సంప్రదాయ పండుగ బోనాల పండుగను పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని పోతురాజుల వేషాలలో అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు..తెలంగాణ బోనాల పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

**– నేరం జరిగిన ప్రదేశంలో నమూనాలను సేకరించి దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చు**

**– సాంకేతికతతో ఇక నుండి సులభ తరం కానున్న కేసులు.**




నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):– జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని, నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో, డిఎన్ఎ శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా, సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్ఈడీ సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్రపరచి, ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయన్నారు. ఎప్పుడైన హత్యలు, మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు, ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ, నేరదర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో ఉండడం వలన, నేర పరిశోధన సులభతరం అవుతుందన్నారు. ఈ మొబైల్ వాహనాల ఉపయోగం వల్ల దర్యాప్తు త్వరిగతన పూర్తి అవుతుందని, నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్, ఆర్ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, నరసింహ క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కిరణ్ స్టార్ ప్లెక్సీ వార్షికోత్సవ వేడుక.

**– నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ.**



భద్రాద్రి కొత్తగూడెం జులై 31 (క్రైమ్ మిర్రర్) వార్షికోత్సవం, పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ముందుగా శ్రేయోభిలాషులు, మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ... 2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగింది. షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో... 13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు.రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి సంఘం ఆధ్వర్యంలో ఎస్సై పి.లక్ష్మీకాంత రెడ్డి కి సన్మానం



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 31: గుమ్మడిదల పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్సై పి.లక్ష్మీకాంత రెడ్డి కి ఏఐటియుసి అనుబంధ సంఘం బొంతపల్లి కనకదుర్గ అమాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఆయనతొ మర్యాద పూర్వకంగా కలిసినట్టు మండల ఏఐటియుసి హమాలి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.గోపాల్, జె.అంజయ్య, ఎర్ర.నర్సింలు, వై. బాల వీరేష్, వై. నరేష్ , ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం విద్యార్థినికి క్రీడారంగంలో ఘనత

**– బాక్సింగ్ అండర్..14 విభాగంలో మెరిసిన యోగిత**



మిర్యాలగూడ, జూలై 31 (క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామ శివారులోని కేంద్రీయ విద్యాలయం ఏడవ తరగతి విద్యార్థిని బి.యోగిత జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో జూలై 27న జరిగిన 54వ కెవిఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్.. 2025లో ఆమె బాక్సింగ్ అండర్..14, 34..36 కేజీల విభాగంలో కాంస్య పతకంను సాధించింది. ఈ ఘనతకు జిల్లా స్థాయి అధికారులు ప్రశంసలు కురిపించారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ అధికారి అక్బర్ ఆలీ యోగితను ప్రత్యేకంగా అభినందించారు. యోగిత మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో కోచ్ రవీందర్ గౌడ్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందింది. ఆమె విజయం వెనుక ఉన్న శ్రమను గుర్తించిన అధికారులు శిక్షకుడు రవీందర్ గౌడ్‌తో పాటు యోగిత తల్లిదండ్రులను కూడా అభినందించారు. ఈ విజయంతో జిల్లా క్రీడా రంగంలో మరో గర్వకారణమైన అడుగు పడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరం

**– సబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భార్గవ్**




చౌటుప్పల్, జులై 31, (క్రైమ్ మిర్రర్): ఇటీవలి కాలంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే ఎంతో అవసరమని సబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్ భార్గవ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల, శ్రీ మేధ జూనియర్ కళాశాలలో విద్యార్థినీలకు ఉచిత కుంగ్ ఫూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని కుంగ్ ఫూ, కరాటే బ్లాక్ బెల్ట్ బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ విజయ్ భార్గవ్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ... విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచకూడదని తెలిపారు. విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంచుకొని లక్ష్యసాధనకై కృషి చేయాలని సూచించారు. విద్యార్థినీల ఆత్మరక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే లాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ, రాజేష్, జ్యోతి, రజిత, నవ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, రాణి , విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో జూలకంటి రంగారెడ్డికి వినతిపత్రం అందజేత

**– చౌటుప్పల ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు**



చౌటుప్పల్, జులై 31, (క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, కోయ్యలగూడెం గ్రామంలో ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్‌లు రాక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితిలలో ప్రైవేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయని, అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని, కళాశాలల అద్దె భవనాలకు అద్దె లను చెల్లించలేని పరిస్థితులలో కాలేజీల యాజమాన్యాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సిపిఎం పార్టీ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు జూనియర్ కళాశాలల నిర్వాహకులు బత్తుల శంకర్, గంగాపురం జంగయ్య, వలమల్ల రాజశేఖర్, సిలివేరు శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పలలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జి వెంకట్రామ్ రెడ్డి

చౌటుప్పల్, జులై 31, (క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణాన్ని, భోజనశాలను, ఆట స్థలాన్ని పరిశీలించారు. భోజనశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, హైజెనిక్ గా మెయింటైన్ చేయాలని, వార్డెన్ కు తగు సూచనలు చేశారు. నీటిని వృధా చేయరాదని విద్యార్థినీలకు తెలిపారు. పారిశుధ్య సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. కోతుల బెడదను నియంత్రణ మార్గాలను అనుసరించి పరిష్కరిస్తామని తెలియజేశారు.




## యాదాద్రి థర్మల్ స్టేషన్- స్టేజ్-2 యూనిట్ ప్రారంభానికి మంత్రుల హాజరు



మిర్యాలగూడ, జూలై 31 (క్రైమ్ మిర్రర్): దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటిపిఎస్) లో శంకుస్థాపన, యూనిట్ ప్రారంభ కార్యక్రమాలకు ఆగస్టు 1న రాష్ట్ర స్థాయి మంత్రులు పర్యటించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు-భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరవుతారని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 9:00 గంటలకు బయలుదేరి, ఉదయం 10:00 గంటలకు వైటిపిఎస్ చేరుకోనున్నారు. అనంతరం ఉదయం 10:15 నుంచి 11:00 గంటల వరకు సమీకృత టౌన్‌షిప్ శంకుస్థాపన కార్యక్రమం జరుగనుంది. 11:05 నుంచి 11:45 గంటల వరకు వైటిపిఎస్ స్టేజ్-2లో 800 మెగావాట్ల యూనిట్-1 ను జాతికి అంకితం చేయనున్నారు. అలాగే మధ్యాహ్నం 12:10 నుంచి 1:00 గంటల వరకు జెన్కో, బిహెచ్ఇఎల్ అధికారులతో కలిసి ప్రాజెక్టు పనులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, చర్చా గోష్టి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:45కు దామరచర్ల నుంచి తిరిగి బేగంపేట వెళ్తారని వెల్లడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలి.

**– కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జులై 31 (క్రైమ్ మిర్రర్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్నటువంటి ఆపరేషన్ గది మరియు లేబర్ రూమును కలెక్టర్ పరిశీలించి ఆపరేషన్ గదిలో మందులు నిల్వ ఉండటాన్ని గమనించి ఇక్కడ ఎందుకు నిల్వ చేశారు, ఆపరేషన్ థియేటర్ ఉపయోగిస్తున్నారా లేదా అని వైద్యులను ప్రశ్నించారు. వైద్యులు మూడు నెలలకు సంబంధించి మందులను ముందుగా నిల్వ చేసినట్లు తగిన ప్రదేశం లేక ఇక్కడ నిల్వ చేసినట్లు వివరించారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరగాలి అని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలందించాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో, సమయపాలన పాటిస్తూ సేవలందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో రోగుల కోసం అవసరమైన రక్తపరీక్షలు, సీజనల్ వ్యాధుల నివారణకు మందుల సరఫరా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులు ఎక్కువగా ఉన్నందున తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం సంరక్షణలో ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని అన్నారు. ఆసుపత్రి రికార్డుల నిర్వహణ, వైద్య సేవల నాణ్యత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. ఆస్పత్రి ఆవరణలో నాటిన మునగ, కరివేపాకు మరియు ఉసిరి చెట్లను కలెక్టర్ పరిశీలించి ఇంకా మిగతా ఖాళీ ప్రదేశంలో కూడా ఈ మొక్కలను నాటాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులో ఇద్దరు అరెస్ట్

- **నిందితులిద్దరూ పాత నేరచరిత్ర ఉన్నవాళ్లు**
- **గ్రామస్తుల విమర్శల దృష్టిని మళ్లించేందుకే దాడి**
- **డీజిల్, కాగడాతో పథకం ప్రకారం నిప్పుపెట్టిన ఘటన**
- **నిందితుల నుంచి లైటర్, ఫోన్లు, నేరానికి వాడిన బట్టలు స్వాధీనం**
- **మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య వివరాలు**



మిర్యాలగూడ, జూలై 31 (క్రైమ్ మిర్రర్): తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సు దగ్ధం ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య గురువారం రాత్రి వెల్లడించారు. జూలై 23 అర్ధరాత్రి 2 గంటల సమయంలో తడకమళ్ల గ్రామ సెంటర్లో ఎంపీపీ పాఠశాల ఎదుట పార్క్ చేసిన టిజి 05 జడ్ 0047 నంబర్ గల మిర్యాలగూడ డిపో ఆర్టీసీ బస్సును గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టిన ఘటనపై విచారణ ప్రారంభించగా, పలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే...బస్సు దగ్ధం చేయడంలో స్థానికులు కుసుమ సుదర్శన్ రెడ్డి, తంగేళ్ల జానకి రెడ్డి పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. సుదర్శన్ రెడ్డి తన పొలం పక్కన ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న వ్యవహారాన్ని గ్రామస్తులు విమర్శించడంతో, దృష్టి మళ్లించేందుకు ఈ దాడికి పాల్పడ్డట్లు దర్యాప్తులో తేలింది. వారిద్దరూ పథకం ప్రకారం సుదర్శన్ ఇంటి నుండి డీజిల్ తీసుకొని, కాగడాతో కలిపి బస్సులో నిప్పంటించారు. అనంతరం ఎవరికీ తెలియకుండా గ్రామం విడిచి వెళ్లగా, మళ్లీ గ్రామానికి వస్తుండగా సబ్‌స్టేషన్ వద్ద పట్టుబడ్డారు. విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. వారితో పాటు దాడికి ఉపయోగించిన బట్టలు, లైటర్, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో సుదర్శన్ రెడ్డిపై ఇప్పటికే 8 కేసులు, జానకి రెడ్డిపై 5 కేసులు ఉన్నాయి. ఈ ఘటనపై సెక్షన్ 379, 426 ఐపీసీ, 303(2), 329(3), 351(2), 61(2), 326(%+%) రీడ్ విత్ 3(5) బిఎన్ఎస్, సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ – 1984 కింద కేసు నమోదు చేసి, ఇద్దరిపైనా రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడమే కాక ప్రజల భద్రతను కూడా ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించిన ఎస్ఐ లక్ష్మయ్య, భూములు ఆక్రమించడమో, హింసాత్మక చర్యలకో పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా ఇలాంటి నేరస్తుల వల్ల ఇబ్బంది ఉంటే పోలీసులను నిర్భయంగా ఆశ్రయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## లక్కారంలో అక్రమ మద్యం పట్టివేత



చౌటుప్పల్, జులై 31, (క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని, లక్కారం గ్రామంలో ఉన్న సిరి కిరాణా జనరల్ స్టోర్ లో తనిఖీ చేయగా షాపు నిర్వాహకురాలు సిలువేరు కవిత అక్రమంగా మద్యం అమ్మకాలను ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని గుర్తించామన్నారు. అట్టి తనిఖీలలో ఓసి 180 ఎంఎల్ 04 బాటిళ్లు, ఐబి 180 ఎం ఎల్ 02 బాటిల్, డక్కన్ బ్లూ 180 ఎంఎల్ 06 బాటిల్స్ గుర్తించి, అట్టి మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నామని సిఐ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సిలువేరు కవిత పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## నేటి నుంచి రేషన్‌కార్డుల పంపిణీ

హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ జిల్లాలో నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీ చేసేందుకు ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి (రవాణా శాఖ) పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం నుంచి నగరంలోని మూడు చోట్ల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు కొత్త రేషన్‌కార్డులను అర్హులకు పంపిణీ చేస్తారని తెలిపారు. ముందుగా ఖైరతాబాద్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాలలో అందజేస్తామన్నారు. కొత్త కార్డులు 55,378 ఉండగా, లబ్ధిదారుల సంఖ్య 2,01,116. ఇప్పటికే ఉన్న పాత రేషన్‌కార్డుల్లో 1,37,947 మంది అర్హులను చేర్చడం ద్వారా 2,32,297 మందికి లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఆటోడ్రైవర్ పట్ల మానవత్వం చాటుకున్న కుల్కచర్ల గ్రామ నివాసి వడ్డే శివప్రకాష్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లో ఆటో డ్రైవర్ గా బతుకుదెరువు కోసం డ్రైవిర్ చేస్తూ సాటి ఆటో డ్రైవర్ల పట్ల కుల్కచర్ల గ్రామ నివాసి వడ్డే శివ ప్రకాష్ మానవత్వం చాటుకుంటున్నాడు. హైదరాబాద్ నగరంలోని మైండ్ స్పేస్ వద్ద ఈ నెల 26న ఒక ఆటో డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ఆ డ్రైవర్ ఆటోలోనే విగతజీవిగా కనిపించాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి ఆటో డ్రైవర్లు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వారందరూ కలిసి సహచర ఆటో డ్రైవర్ మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆసరాగా ఉండాలని మానవత్వం చాటుతున్నారు. ఈ సంఘటనను తెలుసుకున్న ఆటో డ్రైవర్ వడ్డే శివప్రకాష్, వెంకట్ డ్రైవర్లు వెంటనే స్పందించారు. తమ మేలుకో ఆటో డ్రైవర్ అన్న టీమ్‌లోని సభ్యులతో చర్చించి, ప్రతి ఒక్కరి నుండి కొంత డబ్బు సేకరించి, మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. కుటుంబానికి అండగా: మృతునికి ఇద్దరు కూతుర్లు ఉండటంతో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, 22,350 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా, ఆ డబ్బును వారిద్దరి పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. అయితే, తోటి ఆటో డ్రైవర్లు చూపిన మానవత్వం అందరినీ కదిలించింది. ఈ కార్యక్రమంలో వడ్డే శివప్రకాష్, వెంకట్ డ్రైవర్ ఆర్ యాదగిరి, వెంకటేష్,జైపాల్, నరసింహ, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ ఆయా దాష్టీకం

**– విచక్షణ రహితంగా బాలుడికి వాతలు**



నూతనకల్( క్రైమ్ మిర్రర్) విచక్షణ లేకుండా బాలుడిని తీవ్ర గాయాలు పాలు చేసిన సంఘటన మండల పరిధిలోని మాచనపల్లిలో గురువారం జరిగింది. తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మాచనపెల్లి అంగన్వాడీ సెంటర్1లో ఆయాగా పనిచేస్తున్న సోమమ్మ అంగన్వాడి కేంద్రానికి వచ్చిన బాలుడిని విచక్షణ రహితంగా కొట్టడంతో బాలుని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. అంగన్వాడీలో పిల్లలకు ఆటపాటలతో అమ్మ ఒడిని తలపించేలా పాఠశాల అంటే భయం పోయేలా తీర్చిదిద్దాల్సిన సిబ్బంది పిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలపై అమానుషంగా ప్రవర్తించిన ఆయా పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సంఘటనపై సూపర్వైజర్ మంజులతను వివరణ కోరగా అంగన్వాడి టీచర్లు సెక్టార్ మీటింగ్ ఉన్నందున నూతనకల్ కు వచ్చారని, ఆయాలు డ్యూటీలు ఉన్నారని తెలిపారు. సంఘటనపై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ శాఖలో పదవీ విరమణ వేడుక ఘనంగా

- **విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**
- **సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్న డిఇ శ్రీనివాసచారి సూచన**
- **అన్ని ఉద్యోగ సంఘాల సమన్వయంతో ఘన సన్మానం**
- **పలువురు అధికారులు, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు**



మిర్యాలగూడ,జూలై 31( క్రైమ్ మిర్రర్ ): ఉద్యోగ జీవితంలో నేర్చుకున్న అనుభవాన్ని సామాజిక సేవలకే అంకితం చేయాలి అని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి అన్నారు. మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పదవీ విరమణ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యుత్ బిసి ఉద్యోగులు పగిడి పుల్లయ్య, వెంకటమ్మ లైన్ మెన్ దంపతులు పదవీ విరమణ పొందిన సందర్భంగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఘనంగా సన్మానం చేశారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఎం.ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, టౌన్ టూ ఏఈ రవీందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు వై.వి. గిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 1104 యూనియన్, 327 యూనియన్, టీఆర్‌వీకేఎస్ యూనియన్, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, మైనార్టీ, ఓసి అసోసియేషన్లు సహా పలువురు మహిళా ఉద్యోగులు, కార్మికులు హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్,కొండల్, వినయ, అనుష, నవీన్, మురళి, హరి, షఫీ, తోట వెంకటేశ్వర్లు, కొండల్ నాయక్,రిజ్వాన్, సైదులు, కృష్ణారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందేలా చూడాలి

- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**
- **ఇళ్ల నిర్మాణాల్లో విమర్శలకు తావివ్వోదు**
- **స్థోమతలేని లబ్ధిదారులను గుర్తించాలి**
- **మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి**
- **మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**
- **పలు రికార్డులు పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**
- **మర్రిగూడెం ఎంపిడిఓ మునయ్య కు షోకాజ్ నోటీసులు జారీ**



మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో విమర్శలకు ఆరోపణలకు తావివ్వోదు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు ,గృహనిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష నిర్వహించారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమములో ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించడంతోపాటు పీ ఏం ఏ వై గ్రామీణ్ ఆన్లైన్ ఎంట్రీ వివరాల నమోదులో నిర్లక్ష్యం వహించిన మర్రిగూడ ఎంపిడిఓ మునయ్య కు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..ఇండ్ల గ్రౌండింగ్ సోమవారం నాటికి 50 శాతం పురోగతి తీసుకురావాలని అన్నారు. ఇల్లు మంజూరు అయ్యి కట్టుకునేందుకు ఆర్థికంగా స్థోమతలేని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేలా ప్రోత్సహించాలని సూచించారు..ఇళ్ల విషయములో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు..మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు,ఓపీ,వివిధ రికార్డులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు..చండూరు ఆర్డీఓ శ్రీదేవి, గృహ నిర్మాణశాఖ పిడి రాజ్ కుమార్, ఎంపీడీవో లు,తహశీల్దార్ లు,పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు..

## దేవలమ్మ నాగారంలో అక్రమ మద్యం పట్టివేత




చౌటుప్పల్, జులై 31, (క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలను ఎలాంటి అనుమతులు లేకుండా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగారం గ్రామంలో కోయగుర వెంకటేష్ ఇంట్లో తనిఖీ చేయగా ఐబీ 180 ఎం.ఎల్ 09 బాటిల్స్, ఓసి 180 ఎం ఎల్ 07 బాటిల్స్, కేఎఫ్ లైట్ బీర్ మూడు బాటిల్స్ గుర్తించమన్నారు. అట్టి మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నామని సిఐ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# సినిమా

## బాక్సాఫీస్ చూపు 'కింగ్డమ్' వైపు

భారీ అంచనాలతో కింగ్డమ్ థియేటర్లలో అడుగు పెట్టేసింది. యుఎస్ ప్రీమియర్ షోల నుంచి మంచి రిపోర్టులు రావడం శుభ పరిణామం. ఇండియాలో ఏడు గంటల నుంచి ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మధ్యాన్నానికి క్లారిటీ వచ్చేశారన్న అభిప్రాయం ఆడియన్స్‌లో కలిగింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే ట్రెండ్ చూపించడం సాధ్యమయ్యింది. ప్రీమియర్లతో అర మిలియన్ దాటేసిన కింగ్డమ్ ఒక వేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే మాత్రం రెండు వారాల పాటు వసూళ్లను కొల్లగొట్టేయొచ్చు. హరిహర వీరమల్లు ఫలితం తేలిపోయిన నేపథ్యంలో ఇప్పుడు అందరి కళ్ళు దీని మీదే ఉన్నాయి. థియేటర్ ఆక్యుపెన్సీలు అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితిలో విజయ్ దేవరకొండ తిరిగి హౌస్ ఫుల్స్ పెడ



స్తుంది. తక్కువ టైం ఉన్నా సరే ఎక్కువ ప్రమోషన్లు చేసుకోవడంలో టీమ్ సక్సెస్ అయ్యింది. ముఖ్యంగా ట్రైలర్ కట్‌ని డిజైన్ చేసిన తీరు అంచనాలు పెంచింది. ఏదో రెగ్యులర్ మూవీ అనిపించకుండా ఇంటెన్స్ డ్రామా క్రియేట్ తాడనే అభిప్రాయం బయ్యర్ వర్గాల్లో బలంగా ఉంది. గత ఫ్లాపుల ప్రభావం లేకుండా విజయ్ దేవరకొండకు గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్ రవిచందర్ అండగా నిలబడ్డారు. దానికి తోడు సితార ఎంటర్ టైన్మెంట్స్ మార్కెటింగ్ చాలా ప్లస్ అయ్యింది. సరిగ్గా పధ్నాలుగు రోజుల టైం కింగ్డమ్‌కు ఉంది.

ఇంకో పది రోజుల్లో ఆగస్ట్ 9 మహేష్ బాబు పుట్టినరోజు రానుంది. అభిమానులు సహజంగానే ఎస్ఎస్ఎంబి 29 అప్డేట్ గురించి ఎదురు చూస్తారు. కానీ ఈసారి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ ఉండదని రెండు రోజుల క్రితమే క్లారిటీ వచ్చేయడంతో అతడు రీ రిలీజ్‌తోనే సర్దుకోక తప్పదు. దానికి అనుగుణంగానే ఫ్యాన్స్ ఓ రేంజ్ లో దానికి పబ్లిసిటీ ఇస్తున్నారు. చూస్తుంటే స్ట్రెయిట్ సినిమా రేంజ్ లో హడావుడి జరగడం ఖాయమే. ఖలేజా రికార్డులను టార్గెట్ గా పెట్టుకున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఇదిలా ఉంచితే అసలు రాజమౌళి మహేష్ బర్త్ డేని ఎందుకు సీరియస్ గా తీసుకోలేదనే పాయింట్ కొద్దాం. నిజానికి జక్కన్న మనసులో ఇప్పట్లో

## రాజమౌళి టార్గెట్ పుట్టినరోజు కాదు

ఎలాంటి అప్డేట్ ఇచ్చే ఉద్దేశంలో లేదట. ఎలాగూ 2027 రిలీజ్ కాబట్టి కావాలంటే వచ్చే సంవత్సరం మహేష్ పుట్టినరోజుకి టీజర్ వదలొచ్చనే ప్లానింగ్‌లో ఉన్నారట. ఇప్పటిదాకా కనీసం పూజా కార్యక్రమాల వీడియో కూడా బయటికి రాలేదు. ఎందుకయ్యా అంటే



ఎస్ఎస్ఎంబి 29 కోసం పలు అంతర్జాతీయ సంస్థలు కొలాబరేషన్ కోసం ప్రయత్నిస్తున్నాయి. వాటితో డీల్స్ చేసుకుని హాలీవుడ్ కంపెనీ టైఅప్ ద్వారా ఆస్కార్ మార్గాలు మరింత సుగమం చేసుకోవాలనేది రాజమౌళి మాస్టర్ ప్లాన్. అది ఖరారు అయ్యే దాకా అఫీషియల్‌గా టీమ్ నుంచి ప్రెస్ మీట్లు వగైరాలు ఉండవు. అందుకే దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీదే ఈ ప్యాన్ ఇండియా మూవీ రూపొందుతున్నా ఇప్పటిదాకా ఒక పోస్టర్ కానీ ప్రొడక్షన్ హౌస్ తరఫున ఒక ట్విట్టర్ హ్యాండిల్ కానీ మొదలుపెట్టలేదు. పార్ట్‌నర్స్ లాకయ్యాక అప్పుడు ఒక గ్రాండ్ ఈవెంట్ ద్వారా మొత్తం వివరాలు వెల్లడిస్తారు. అప్పటి దాకా ఫ్యాన్స్‌కి లాంగ్ వెయి టింగ్ తప్పదు.

## సూరికి టైమ్ ఇచ్చిన పవన్ కళ్యాణ్?

ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సినిమాల్లో రావాల్సినవి రెండే ఉన్నాయి. ఓజి షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25 రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఉస్తాద్ భగత్ సింగ్ చివరి దశలో ఉంది. వారం లోపే గుమ్మడికాయ కొట్టేలా ఉన్నారు. హరిహర వీరమల్లు పార్ట్ 1 ఫలితం చూశాక రెండో భాగం మీద ఆశలు సన్నగిల్లాయి. ఒకవేళ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణలు పూను కున్నా ఫ్యాన్సే వద్దనేలా ఉన్నారు. వీటి సంగతి పక్కన పెడితే పవన్ ఎప్పుడో కమిట్ మెంట్ ఇచ్చిన



మూవీ మరొకటి ఉంది. నిర్మాత రామ్ తాళ్ళూరితో సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఫీషియల్ ప్రకటన వచ్చి ఏళ్ళు గడిచిపోయాయి. తర్వాత అప్డేట్ లేదు. తాజా సమాచారం మేరకు ఇది కూడా లైన్ లోకి వస్తోందట. అయితే సురేందర్ రెడ్డి ముందు చెప్పిన కథకు ఎక్కువ డేట్స్, భారీ బడ్జెట్ అవసరం ఉండటంతో దాన్ని పక్కనపెట్టేసి ఒక తమిళ రీమేక్‌ని పవన్ సూచించినట్టు ఒక గాసిప్ ఇండస్ట్రీ వర్గాల్లో తిరుగుతోంది. రాజకీయంగా తానున్న బిజీలో ఎక్కువ స్ట్రెయిట్ ఫిలింస్ చేయలేనని, వేగంగా పూర్తయ్యే ఛాన్స్ ఉన్న రీమేకుల మీద దృష్టి పెట్టడం తప్ప వేరే ఆప్షన్ లేదని సూరికి చెప్పినట్టుగా వినికిడి. ఏజెంట్‌తో దారుణమైన డిజాస్టర్ మూటగట్టుకున్న సురేందర్ రెడ్డికి ఎస్ అనడం మినహా మరో మార్గం ఉండదు.

## సర్దార్ కష్టాలు చూస్తే జాలేస్తుంది

బాలీవుడ్ లో ఇప్పుడు మినిమమ్ గ్యారెంటీ హిట్స్ ఉన్న హీరో అజయ్ దేవగన్. బడ్జెట్, జానర్ ఎంతైనా, ఏదైనా పెట్టుబడిని సేఫ్‌గా ఇవ్వగలుగుతున్నాడు. అలాంటి స్టార్ హీరో కొత్త సినిమాకు కష్టాలు రావడమంటే విచిత్రమేగా. ఆగస్ట్ 1 అంటే ఇంకో రెండు రోజుల్లో సన్నాఫ్ సర్దార్ 2 విడుదల కాబోతోంది. మొదటి భాగం మన సునీల్ మర్యాదరామన్నకు రీమేక్. ఇప్పుడీ సీక్వెల్ పూర్తిగా కొత్త కథతో



రాసుకున్నారు. సర్దార్ విదేశాలకు వెళ్తే ఏమవుతుందని పాయింట్ మీద రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ట్రైలర్ మీద ఆశించిన స్పందన రాకపోగా ట్రోలింగ్ కు గురయ్యింది. ఇదిలా ఉండగా సన్నాఫ్ సర్దార్ 2కి దేశవ్యాప్తంగా థియేటర్ల కొరత ఎదురయ్యిందట. ఎందుకంటే అయిదు వందల కోట్ల వైపు పరుగులు పెడుతున్న సైయారా బాక్సాఫీస్ వద్ద ఇంకా స్ట్రాంగ్‌గా ఉండటంతో ఎగ్జిబిటర్లు మూడో వారంలోనూ దాన్ని కొనసాగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇంకోవైపు యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహ అనూహ్యంగా పికప్ అయిపోయి భాషతో సంబంధం లేకుండా అన్ని రాష్ట్రాల్లో రికార్డు వసూళ్లు రాబడుతోంది. దీన్ని తీసేయడానికి డిస్ట్రిబ్యూటర్లు ఇష్టపడటం లేదు. దక్షిణాదిలో విజయ్ దేవరకొండ కింగ్డమ్ వల్ల మల్టీప్లెక్సుల్లోనూ అవసరమైన స్క్రీన్లు దొరకడం లేదు. ఇవన్నీ ఒక ఎత్తైతే సన్నాఫ్ సర్దార్ 2కి బజ్ లేకపోవడం గమనించిన నిర్మాతలు మొదటి రోజే టికెట్ల మీద 50శాతం డిస్కౌంట్ ప్రకటించారు. కాకపోతే రెండు కొంటేనే ఈ ఆఫర్ వర్తిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే వన్ ప్లస్ వన్ అన్నమాట. ఇంకో ట్విస్ట్ ఏంటంటే సన్నాఫ్ సర్దార్2 తో పాటుగా త్రిప్తి డిమ్రి ధడక్ 2ని పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. మూలిగే నక్క మీద తాటిపండు పడటం అంటే ఇదే.

## మాస్ జాతర రాకలో మార్పుంటుందా ?

మాస్ మహారాజా రవితేజ మాస్ జాతర ఆగస్ట్ 27 విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఆ మేరకు కొన్ని వారాల క్రితమే అధికారిక ప్రకటన ఇచ్చారు. నిజానికి ఇది ఏప్రిల్ లో రావాల్సిన సినిమా. పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఒకసారి కాంపిటీషన్, మరోసారి శ్రీలీల డేట్లు అందుబాటులో లేకపోవడం, ఇంకోసారి పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కావడం ఇలా రకరకాల అడ్డంకులు ఎదురయ్యాయి. ఇటీవలే రవితేజ తండ్రి కాలం చేయడంతో మరోసారి విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఊహించని విషాదం కావడంతో మాస్ రాజా



సర్దుకోవడానికి కొంత సమయం పడుతుంది. పైగా శ్రీలీల కాల్ షీట్లు లేవట. చేతిలో చూస్తేనేమో నెల రోజులు కూడా టైం లేదు. ఈలోగా ఫస్ట్ కాపీ సిద్ధం చేసి, రీ రికార్డింగ్, సెన్సార్, ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్, ప్రమోషన్ వగైరా సవాలక్ష పనులన్నీ చూసుకోవాలి. ఇది తీవ్ర ఒత్తిడికి దారి తీస్తుంది. అసలే సితార బృందం కింగ్డమ్ హడావిడిలో ఉంది. ఓ వారం దాకా దాని వ్యవహారాలు కొనసాగుతాయి. అటుపై నాగవంశీ వార్ 2 తాలూకు డిస్ట్రిబ్యూషన్, థియేటర్ రిలీజ్ వ్యవహారాల మీద దృష్టిపెట్టాలి. పెద్దమొత్తం కాబట్టి ఆషామాషీగా వేరొకరికి అప్పజెప్పలేరు. ఇంత టైట్ షెడ్యూల్ లో మాస్ జాతర మీద ఫోకస్ పెట్టడం సులభం కాదు. అందుకే ప్రెజర్ తీసుకోకూడదని అనుకుంటున్నారట. అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు కానీ ఒకవేళ నిజమైతే మాత్రం దసరాకు వెళ్ళాల్సి ఉంటుంది. అయితే ఓజి, అఖండ 2, కాంతార 2తో పండగ సీజన్ ఆల్రెడీ ప్యాక్ అయ్యి ఉంది. ఎవరైనా తప్పుకుంటే అప్పుడో స్లాట్ తీసుకోవచ్చు. కానీ అంత సులభంగా జరిగేలా కనిపించడం లేదు.

## ఒటిటిలోకి సుహాస్ కొత్త చిత్రం..

షార్ట్ ఫిలిమ్స్‌లో నటించి.. తన ప్రతిభతో అందరినీ మెప్పించి.. వెండితెరపై సక్సెస్‌ఫుల్ హీరోగా దూసుకుపోతున్నాడు సుహాస్. అతడు నటించిన లేటెస్ట్ చిత్రం 'ఓ భామ.. అయ్యో రామ'. ఈ సినిమాలో మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ నెల 11వ తేదీన విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకుంది. కామెడీతో పాటు ఎమోషన్స్ కలిసి ఈ సినిమా సుహాస్ ఖాతాలో మరో హిట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమా ఒటిటిలో సందడి చేసేం దుకు సిద్ధమైం ది. ప్రముఖ ఒటిటి సంస్థ ఈటివి విన్‌లో ఈ సినిమా ఆగస్టు 1వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఒటిటి సంస్థ ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. ఇక ఈ సినిమాకి రామ్ గోదల దర్శకత్వం వహించగా.. రాధన్ సంగీతం అందించారు. అలీ, అనిత, పృథ్వీ, ప్రభాస్ శ్రీను తదితరులు నటించారు.






## హిందీ సినిమా కష్టం..!


ఒకప్పుడు కోలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడిగా ఉండేవాడు మురుగదాస్. తమిళంలో ఆయన రూపొందించిన రమణ, గజిని, కత్తి, తుపాకి సినిమాలు మామూలు హిట్లు కాదు. 'రమణ' తెలుగులోకి 'ఠాగూర్' పేరుతో రీమేక్ అయి ఇక్కడ ఇండస్ట్రీ హిట్ అయింది. 'గజిని' తెలుగు లోకి అనువాదమై ఇక్కడా బ్లాక్ బస్టర్ అయింది. హిందీలో మురుగదాసే డైరెక్ట్ చేయగా.. అక్కడా భారీ విజయా న్నందుకుంది. దీంతో ఇటు తెలుగులో, అటు హిందీలోనూ 'స్పైడర్', హిందీలో 'సికందర్' దారుణమైన ఫలితా న్నందుకున్నాయి. తమిళంలో దర్బార్ కూడా సరిగా ఆడలేదు. 'సికందర్' రిజల్ట్ చూశాక మురుగదాస్ పనైపోయిందని తేల్చేశా రంతా. ఐతే తమిళంలో శివకార్తికేయన్ హీరోగా రూపొందిస్తున్న 'మదరాసి'తో బౌన్స్ బ్యాక్ అవుతానని ధీమాగా ఉన్నాడు మురుగ. ఈ సందర్భంగా ఆయన ఒక ఇంటర్వ్యూలో తమిళేతర భాషల్లో అనుకు న్నంతగా తాను సక్సెస్ కాకపోవడంపై మాట్లాడారు. తాను



ఆయనకు అభిమానులు ఏర్పడ్డారు. తెలుగులో తర్వాత మెగాస్టార్ చిరంజీవితో మురుగదాస్ తీసిన 'స్టాలిన్' ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ఐతే గత కొన్నేళ్లుగా మురుగ దాస్‌కు అస్సలు కలిసి రావడం లేదు. తెలుగులో వేరే భాషలకు, ముఖ్యంగా హిందీకి వెళ్తే సినిమా తీయడంలో హ్యాండి క్యాప్డ్ అయిపోతానని చెప్పాడు. "నా మాతృ భాషలో సినిమాలు తీయడం నాకు సులువు. ఇక్కడి వారికి ఎలాంటి కథ నచ్చుతుందో నాకు తెలుసు.

## నాగార్జున క్షమాపణలు చెప్పారు

1998లో చంద్రలేఖ సినిమాలో నాగార్జున, రమ్యకృష్ణతో ఇషా కొప్పికర్ నటించారు. ఈ సినిమాకు కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు చెంపదెబ్బలు సన్నివేశాన్ని ఇషా కొప్పి కర్ గుర్తు చేశారు. చంద్రలేఖ సినిమా తనకు రెండో సినిమా, హీరో నాగార్జున తన చెంపపై గట్టిగా కొట్టే సన్నివేశం ఉందని, ఆయన తనపై నెమ్మదిగా కొట్టడంతో సన్నివేశం సరిగా రాలేదని, దీంతో మరోసారి గట్టిగా కొట్టమని నాగార్జున చెప్పానని వివరించారు. నాగార్జున అలా తన చెంపపై 15 సార్లు కొట్టారని, అప్పటికే తన చెంప కందిపోవడంతో పాటు వాతలు కూడా పడ్డాయని పేర్కొన్నారు. నాగార్జున తన దగ్గరికి వచ్చి క్షమాపణలు చెప్పారు, కానీ తానే వద్దని వారించానని గుర్తు చేస్తూ నవ్వుకున్నారు. సన్నివేశం డిమాండ్ చేస్తే ఇలాంటివి సహజమని ఇషా చెప్పు కొచ్చారు. 1997లో వైఫ్ ఆఫ్ వరప్రసాద్ సినిమాలో తొలి సారిగా అతిథి పాత్రలో ఇషా నటించారు. నాగార్జునతో సినిమా చేసిన తరువాత హిందీ, తమిళ, తెలుగు, కన్నడ భాషలలో ఆమె 50కు పైగా సినిమాలలో నటించి మెప్పించారు. పలు వెబ్ సిరీస్‌లో నటించి ప్రేక్షకులను అలరించారు. 2017లో నిఖిల్ హీరో తెరకెక్కిన కేశవ మూవీలో కూడా నటించారు.



# ప్రమోషన్ల షెడ్యూల్ వచ్చేసింది

ఈ నిర్ణయంతో చాలా మంది ఉపాధ్యాయుల కల నెరవేరనుంది. అయితే.. పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్‌లను అవసరమైన బడుల్లోనే నియమిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. గురువారం నాడు పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ విషయమై ఉత్తర్వులు జారీ చేశారు.

**పదోన్నతుల షెడ్యూల్ విడుదల..**

ఈ పదోన్నతుల ప్రక్రియ కోసం ప్రభుత్వం ఒక షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఆగస్టు 2వ తేదీ నుంచే ఈ ప్రక్రియ మొదలవుతుంది. మొత్తం పది రోజుల్లో ఇది పూర్తవుతుంది. రీజనల్ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా విద్యా శాఖాధికారులకు ఈ షెడ్యూల్‌ను పంపించి.. అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 2: గెజిటెడ్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు, అలాగే గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి పొందాలనుకునే స్కూల్ అసిస్టెంట్‌ల సీనియారిటీ జాబితాలు, స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతికి సెకండరీ గ్రేడ్ టీచర్స్ సీనియారిటీ జాబితాలను ఆన్‌లైన్‌లో, డీఈఓల వెబ్‌సైట్లలో పెడతారు. ఆగస్టు 3: ప్రభుత్వ, స్థానిక సంస్థల బడుల్లోని స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ల తాత్కాలిక సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలను తీసుకుంటారు. ఆగస్టు 4, 5: వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, తుది సీనియారిటీ జాబితాలను విడుదల చేస్తారు. ఆగస్టు 6: పదోన్నతి కోసం స్కూల్ అసిస్టెంట్‌లు తమకు నచ్చిన చోటు కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. ఆగస్టు 7వ తేదీన.. గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు స్కూల్ అసిస్టెంట్‌లకు పదోన్నతి ఉత్తర్వులు ఇస్తారు. ఆగస్టు 8, 9వ తేదీల్లో.. గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి ఉత్తర్వులు ఇచ్చాక, స్కూల్ అసిస్టెంట్, ఇతర క్యాడర్లలో ఖాళీలు ఎంత ఉన్నాయో చూపిస్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలు తీసుకుని పరిష్కరించాక, తుది జాబితాలు ప్రకటిస్తారు.

ఆగస్టు 10వ తేదీన స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కోసం సెకండరీ గ్రేడ్ టీచర్స్ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. ఆగస్టు 11వ తేదీన జిల్లా కలెక్టర్ ఆమోదం వచ్చాక సెకండరీ గ్రేడ్ టీచర్స్ పదోన్నతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

## సొంత భూమి ఉన్న రైతులకు పండగే

రైతుకు కష్టపడినదే ఏది చేతికి రాదు. అయినా.. కొన్ని సార్లు ఆ పంటకు అధిక దిగుబడి రాక ఇబ్బంది పడుతుంటారు. అందుకే.. కూరగాయలు, పండ్లు, పూల తోటల సాగును పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలు, పథకాలను ఇస్తున్నాయి. ఇవి రైతులు అధిక లాభాలు సంపాదించుకోవడానికి, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాగా ఉపయోగపడతాయి. నేషనల్ హార్టికల్చర్ బోర్డు ద్వారా రైతన్నలకు భారీగా సబ్సిడీలు అందుతున్నాయి. ముఖ్యంగా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన వంటి పథకాలు ఉన్నాయి. ఎవరికైతే సొంత భూమి ఉండి, ఆధునిక పద్ధతుల్లో ఉద్యాన పంటలు పండించాలనుకుంటున్నారో, వారికి ఇవి బాగా పనికొస్తాయి. రక్షిత సాగు (నెట్ హౌస్, గ్రీన్ హౌస్) కింద.. 2,500 చదరపు మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ స్థలంలో టమాటా, క్యాప్సికం, కీర, దోసకాయ లాంటి కూరగాయలు, లేదా గులాబీ, ఆర్కిడ్, అంథూరియం లాంటి పూల సాగుకు ఏకంగా రూ.1.12 కోట్ల వరకు మంజూరు చేస్తోంది. ఇందులో సగానికి సగం, అంటే 50 శాతం సబ్సిడీగా వస్తుంది. ఈ డబ్బుతో నెట్ హౌస్‌లు, గ్రీన్ హౌస్‌లు, పక్షుల నుంచి రక్షణ కల్పించే నెట్స్ (యాంటీ–బర్డ్ నెట్స్), టన్నెల్స్ (సొరంగాలు), వడగళ్ల నుంచి కాపాడే నెట్స్ (హెయిల్ నెట్స్) లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవచ్చు. పండ్ల తోటల సాగుకు: ఐదు ఎకరాల విస్తీర్ణంలో నిమ్మ, నారింజ, మామిడి, సీతాఫలం, రేగు, అరటి, దానిమ్మ లాంటి పండ్ల తోటలు వేయడానికి రూ.75 లక్షల వరకు ఇస్తారు. ఇందులో 40 శాతం (రూ.30 లక్షలు) సబ్సిడీగా అందుతుంది. భూమిని చదును చేసుకోవడం, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), వ్యవసాయ పనులకు యంత్రాలు (యాంత్రీకరణ), నీటిపారుదల వసతులు, పంట ప్యాకింగ్, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి వాటికి ఈ డబ్బును వాడుకోవచ్చు. పండించిన పంటను ఎక్కువ రోజులు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు (శీతలీకరణ గిడ్డంగులు), ప్యాకింగ్ చేసే గదులు (ప్యాక్‌హౌజ్‌లు) చాలా ముఖ్యం. వీటి ఏర్పాటుకు కూడా ప్రభుత్వం రాయితీలు ఇస్తోంది. ప్యాక్‌హౌస్‌లు, రీపేనింగ్ చాంబర్‌లు, శుద్ధి యూనిట్లు, శీతలీకరణ నిర్మాణాలకు రూ.1.45 కోట్ల వరకు ఇస్తారు. ఇందులో 30 శాతం సబ్సిడీగా అందుతుంది. అలాగే.. 5 వేల నుంచి 10 వేల టన్నుల సామర్థ్యం ఉండే కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి 35 శాతం సబ్సిడీ లభిస్తుంది.

## సింహాచలంలో పెళ్లికు కొత్త విధానం

సింహాచలంలో కొలువైన అప్పన్న సన్నిధిలో వివాహం చేసుకునేవారికి అధికారులు తీపికబురు చెప్పారు. గతంలో సింహాచలంలో వివాహాలు చేసుకునేవారి నుంచి కాంట్రాక్టర్‌లు భారీగా డబ్బులు వసూలు చేసేవారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా కాంట్రాక్టర్లకు ఇచ్చిన గడువు ముగియడంతో ఆలయ అధికారులు సింహాచలం ఆలయంలో వివాహాలకు సంబంధించి అనుమతులకు నూతన విధానాన్ని తీసుకొచ్చారు. ఆలయ ఈవో త్రినాథరావు ఆదేశాలతో నేటి నుంచి ఈ వీటిని అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు కొన్ని మార్గదర్శకాలు జారీ చేశారు. సింహగిరి పుణ్యక్షేత్రంలో ఉన్న పాదాలమమ్మ, బంగారమ్మ ఆలయాలు.. గజపతి సత్రం, లోవతోట దగ్గర వివాహాలు చేసుకునేందుకు అనుమతి ఇస్తారు. కొండ దిగువన, పైన (భక్తులకు అసౌకర్యం లేని ప్రాంతాలు) గుర్తించి ఈవో అనుమతి తీసుకున్న తర్వాత పెళ్లిళ్లు చేసుకోవచ్చని తెలిపారు అధికారులు. వివాహాలు చేసుకునేందుకు నెల (30 రోజులు) ముందు నుంచి మాత్రమే అడ్వాన్స్ బుకింగ్‌కు అవకాశం ఉంటుంది.. దీని కోసం పెళ్లి బృందం రూ.10 వేలు జమ చేయాల్సి ఉంటుందన్నారు. పెళ్లిళ్లు చేసుకునేవారు ఆలయం నుంచి విద్యుత్ వినియోగించుకుంటే కనుక లోడును బట్టి ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్‌తో డెకరేషన్ చేసుకుంటే కనుక జనరేటర్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇస్తారు. వివాహమైన తర్వాత మూడు గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేసి తిరిగి దేవస్థానం వారికి అప్పగించాలి. వివాహం అనంతరం పారిశుధ్య నిర్వహణ, ఇతర అవసరాలకు కూడా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ కొండ దిగువన, పైన పెళ్లిళ్లు చేసుకునేవారు ముందు రూ. 5 వేలు డిపాజిట్ చెల్లిస్తే.. వివాహం తర్వాత తిరిగి ఇచ్చేస్తారు. పెళ్లి మండపాలు, విద్యుత్ అలంకరణలు దేవస్థానం సూచించిన ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవలని సూచించారు. మరోవైపు సింహాద్రి అప్పన్న స్వామి ఆభరణాల తనిఖీ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. నరసింహుడి ఆభరణాల లెక్కల్లో తేడాలున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీ చేస్తున్నారు. గతంలో కడప జిల్లాకు చెందిన కె.ప్రభాకరాచారి అనే వ్యక్తి సింహాచలం ఆలయంలోని బంగారం, వెండి ఆభరణాలు మాయమయ్యాయని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి కమిషనర్ ఆభరణాల తనిఖీకి ఆదేశించారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో ఆర్‌జేసీ (రాజమహేంద్రవరం) నేతృత్వంలో అధికారి పల్లంరాజు ఆభరణాలను తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. మరోసారి తనిఖీలు చేయాలని ఆర్జేసీ ఐదుగురు సభ్యులతో మరో కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి ఆర్‌జేసీ సుబ్బారావు సింహాచలం ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించగా.. చందనోత్సవం ఘటనలో గోడ కూలిన ఘటనలో ఆయన్ను సస్పెండ్ చేయడంతో.. ఈ కమిటీ పని ఆగిపోయింది. సింహాచలం ఆలయ ఈవోగా అదనపు బాధ్యతల్లో ఉన్న త్రినాథరావు.. రాజమహేంద్రవరం ఆర్‌జేసీగా నియమితులయ్యారు. ఆయన పాత కమిటీని సమీక్షించి.. ఆభరణాలను వెంటనే తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆగస్టు 8న ఒక కమిటీ సింహాచలం వచ్చి ఆభరణాలను తనిఖీ చేయనుంది.

## ఏపీలో సీనియర్ సిటిజన్లకు తీపికబురు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో సీనియర్ సిటిజన్లకు తీపికబురు చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేస్తున్న సీనియర్ సిటిజన్ కార్డు సర్వీసుకు దరఖాస్తు ఫీజును ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఇప్పుడు ఎటువంటి దరఖాస్తు ఫీజు చెల్లించకుండానే ఉచితంగా సర్వీసును ప్రజలు పొందవచ్చు. గతంలో సీనియర్ సిటిజన్ కార్డు కోసం రూ.40 చెల్లించాల్సి ఉండేదని చెబుతున్నారు.. కానీ ఇకపై ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. 60 ఏళ్లు నిండిన వారికి సీనియర్ సిటిజన్ కార్డును డిజిటల్‌గా ఇస్తోంది. ఈ కార్డుతో ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందడం సులువు అవుతుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ సేవ అందుబాటులో ఉంటుంది. మీసేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా కూడా పొందవచ్చు. అవగాహన ఉన్నవారు మొబైల్ ఫోన్ ద్వారా కూడా అప్లై చేసుకోవచ్చు. వయసు ధృవీకరణ లేదా ఏదైనా ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు, అడ్రస్ ప్రూఫ్, ఫోటో, బ్లడ్ గ్రూప్, ఎమర్జెన్సీలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు, బ్యాంక్ అకౌంట్‌తో పాటూ అవసరమైన పత్రాలు సమర్పించాలి. ఈ సీనియర్ సిటిజన్ కార్డుల్ని 60 ఏళ్లు దాటిన పురుషులు, 58 ఏళ్లు దాటిన మహిళలకు ఇస్తారు.. ఈ సీనియర్ సిటిజన్ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.. జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో కూడా ఇస్తారు. ఈ సీనియర్ సిటిజన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పది, 15 నిమిషాల్లో ఇస్తారు. సీనియర్ సిటిజన్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.. ఈ కార్డుతో సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ బస్సు టికెట్‌లో 25 శాతం రాయితీ లభిస్తుంది. అలాగే దూరం వెళ్లే బస్సులు కాకుండా ప్రతి ఆర్టీసీ బస్సులో రెండు సీట్లు సీనియర్ సిటిజన్లకు రిజర్వ్ చేస్తారు. రైల్వే స్టేషన్‌లలో వీరికి ప్రత్యేకంగా కౌంటర్లు.. వీల్‌ఛైర్ల సదుపాయం, లోయర్ బెర్త్‌ల కేటాయింపులో ప్రాధాన్యత, రైలులలో ఒక్కో స్లీపర్ కోచ్‌లో ఆరు బెర్త్‌లు, థర్డ్ ఏసీలో నాలుగు బెర్త్‌లు, సెకండ్ ఏసీలో మూడు బెర్త్‌లు సీనియర్ సిటిజన్‌లకు (ఎవరు ముందుగా రిజర్వేషన్ చేసుకుంటే వారికి) కేటాయిస్తారు. సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్న వారికి కొత్త పాస్‌పోర్టు కోసం స్లాట్ బుక్ చేసుకుంటే ఫీజులో 10 శాతం తగ్గింపు ఉంది. అలాగే వీరికి సంబంధించిన కేసుల విచారణకు కోర్టుల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఈ కేసులకు పిటిషనర్లు కోరితే ప్రత్యేకంగా విచారణ తేదీలు కేటాయిస్తారు. బ్యాంకుల్లో కూడా వీరికి ప్రత్యేకంగా క్యూ లైన్ కౌంటర్ ఉంటుంది.. సర్వీసుల్లో ప్రాధాన్యం కల్పిస్తారు. 60–79 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అదనంగా 0.5 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. అదే 80 ఏళ్లుపైబడిన వారికి అయితే 1% వడ్డీ రేటు లభిస్తుంది. వీటితో పాటు మరికొన్ని ఉపయోగలు కూడా ఉన్నాయి. బ్యాంకుల్లో అడిగితే ఆ వివరాలు చెబుతారు. అలాగే సీనియర్ సిటిజన్ కార్డులు ఉన్నవారికి ఆదాయ పన్ను విషయంలోనూ మినహాయింపులు ఉన్నాయి.

## సిగాచీ ప్రమాదంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

పాశమైలారం సిగాచీ పరిశ్రమలో చోటు చేసుకున్న రియాక్టర్ బ్లాస్ట్ ప్రమాదం భారీ ప్రాణ నష్టాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా చనిపోయారు. 8మంది ఆనవాళ్లు కూడా దొరకలేదు. ప్రమాద బాధితులకు కంపెనీ కోటి రూపాయల పరిహారం ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని సూచించింది. ప్రమాదంపై దాఖలైన పిటిషన్‌పై గురువారం నాడు కోర్టు విచారణ జరిపింది. బాధితులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని కోర్టు.. ప్రభుత్వాన్ని ఆదేశించింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. తదుపరి విచారణను ఆగస్టు 27కి వాయిదా వేసింది.సిగాచీ ప్రమాదంపై విశ్రాంత శాస్త్రవేత్త కె. బాబూరావు హైకోర్టులో కొన్ని రోజుల క్రితం ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్) దాఖలు చేశారు. సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. కర్మాగారంలో భద్రతా ప్రమాణాలు లేకపోవడం, బాధితులకు పరిహారం చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం నాడు విచారణ జరిపింది. ఈక్రమంలో పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ, కార్మికుల్లో ఎక్కువ మంది కాంట్రాక్ట్ పద్ధతిలో చేరిన వలస కార్మికులని కోర్టుకు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు, గాయపడిన కార్మికులకు పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా.. న్యాయస్థానం ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా ప్రమాదంపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దర్యాప్తు పురోగతిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రశ్నించారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఇంత వరకు ఎవరినైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించగా.. ప్రభుత్వం లేదని సమాధానం చెప్పింది.ఈ క్రమంలో కోర్టు.. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో ఎంతమంది కార్మికులు ఉన్నారు.. వారిలో శాశ్వత, సాధారణ, రోజువారీ వేతన కార్మికుల వివరాలు ఎక్కడ అని ప్రశ్నించింది. కార్మికులకు చెల్లించిన పరిహారం వివరాలను కౌంటర్‌లో వెల్లడించాలని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీ, నిపుణుల కమిటీ నివేదికల కోసం ఎదురు చూస్తున్నామని కోర్టుకు తెలిపారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. ఈ రెండు కమిటీల నివేదికలపై ప్రమాద దర్యాప్తు ఆధారపడి ఉంటుందా ప్రశ్నించారు. అందుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది లేదని సమాధానం చెప్పారు. సిగాచీ ప్రమాదంపై పిటిషనర్ లేవనెత్తిన అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని ధర్మాసనం తెలిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి అదనపు అడ్వొకేట్ జనరల్ 4 వారాల సమయం కోరగా.. ధర్మాసనం 3 వారాల సమయం సరిపోతుందని బదులిచ్చింది. ఆగస్టు 27కి తదుపరి విచారణను వాయిదా వేసింది.

## హైడ్రాకు మరో బాధ్యత.

హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో తనదైన ముద్ర వేసిన హైడ్రా బృందాలు ఇప్పుడు మరో కీలక బాధ్యతను భుజానికెత్తుకున్నాయి. నగరంలోని నాలాలు, క్యాచ్‌పిట్‌లు, కల్వర్టుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వర్షాకాలంలో ఎదురయ్యే వరదల ముప్పును తగ్గించే కృషిలో నిమగ్నమయ్యాయి. కొందరు హైడ్రా కార్యకలాపాలను స్వాగతిస్తుంటే.. మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా.. నాలాల ఆక్రమణలు, చెరువుల కబ్జాలను అరికట్టడంలో హైడ్రా చురుకుగా ఉందనడంలో సందేహం లేదు. ఇప్పుడు వారి దృష్టి పట్టణ ప్రాంతాల్లోని నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేయడంపై కేంద్రీకృతమైంది. హైడ్రా డీఆర్‌ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) మరియు ఎంఈటీ (మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్) బృందాలు నిరంతరాయంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లోని నాలాల్లో చెత్తను తొలగిస్తున్నాయి. కల్వర్టులు, క్యాచ్‌పిట్‌లు, వరద కాలువల వద్ద లారీల కొద్దీ పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయి. ఈ వ్యర్థాలు సాధారణంగా వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుపడి, లోతట్టు ప్రాంతాల్లో వరదలకు కారణమవుతాయి.అల్వాల్‌లోని బృందావన్ కాలనీ కల్వర్టులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, సిల్ట్‌ను తొలగించడంతో వరద నీరు సాఫీగా పారుతోంది. బుల్కాపూర్ నాలాలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సిల్ట్‌తో పాటు, చెత్తను తొలగించే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. టోలిచౌకి ప్రాంతంలోని హకీంపేట, హఫీజ్‌బాబానగర్, సాబాజ్‌కాలనీ అయేషా మసీద్ రోడ్డు తదితర ప్రాంతాల్లో టన్నుల కొద్దీ చెత్తను తొలగించారు. బోరబండ పెద్దమ్మనగర్‌లో గతంలో వర్షం పడితే రహదారులు పూర్తిగా జలమయం అయ్యేవి. ఇప్పుడు సిల్ట్‌ను తొలగించడంతో నీరు సాఫీగా పోతోంది, ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. కూడికుంట లేక్ ఔట్‌లెట్‌లో పేరుకుపోయిన చెత్తను కూడా హైడ్రా బృందాలు సమర్థవంతంగా తొలగించాయి.

## స్కూల్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.6వేలు



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు అద్భుత అవకాశం కల్పించింది. రవాణా ఖర్చుల కోసం ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది.. ఈ మేరకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈ ఏడాది దాదాపు 79,860 మంది విద్యార్థులకు మొత్తం రూ.47.91 కోట్లు రవాణా భత్యంగా చెల్లిస్తారు. పాఠశాల దూరం ఎక్కువగా ఉంటే ఈ డబ్బులు ఇస్తారు. ఎవరూ బడి దూరం అనే కారణంతో చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ (టీఏ) ఇస్తోంది. గతంలో డబ్బులు ఒకేసారి ఇచ్చేవారు. విద్యా హక్కు చట్టం ప్రకారం.. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు టీఏ (ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్) పొందే అవకాశం ఉంది. పిల్లలు ఉండే చోటు నుంచి ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటరు కంటే ఎక్కువ దూరం ఉంటే డబ్బులు ఇస్తారు. ప్రాథమికోన్నత పాఠశాల మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే కూడా డబ్బులు ఇస్తారు. సెకండరీ పాఠశాల ఐదు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే రవాణా భత్యం ఇస్తారు. ఒక్కో విద్యార్థికి నెలకి రూ.600 చొప్పున అందిస్తారు.. ఏడాదికి అయితే రూ.6 వేలు ఇస్తారు. ఈ డబ్బుల్ని విద్యార్థులు స్కూల్‌కు వెళ్లడానికి బస్సు లేదా ఇతర రవాణా మార్గాలను ఉపయోగించుకోవచ్చు. ఈ ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు అకౌంట్‌కు జమ చేస్తారు. ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులు ఈ పథకానికి అర్హులు కాదు. పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే అర్హులైన విద్యార్థులను గుర్తించి.. వారి వివరాలను లీప్ యాప్‌లో నమోదు చేసింది. అనంతరం ఎంఈవోలు పరిశీలిస్తే సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ధృవీకరిస్తారు. ఆగస్టు 10 నాటికి లబ్ధిదారుల తుది జాబితాను అధికారులు ఖరారు చేస్తారు.. త్వరలోనే అర్హులైన విద్యార్థులకు టీఏ జమ చేస్తారు. ప్రతి ఏటా 10 నెలల పాటూ ఈ ట్రావెల్ అలవెన్స్ అందజేస్తారు. ఈ మేరకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

## జగన్ జైలుకు వెళ్తారా అని అడిగిన మీడియా

వైఎస్సార్ సీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఎంతో నష్టపోయిందని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. వైఎస్ జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారన్న లోకేష్.. ఆయన అభివృద్ధి చేయరు, చేసేవారిని అడ్డుకుంటారంటూ మండిపడ్డారు. సింగపూర్ పర్యటనకు సంబంధించి మీడియా సమావేశం నిర్వహించిన లోకేష్.. మద్యం కేసులో జగన్ అరెస్ట్ అవుతారా? అంటూ సచివాలయంలో గురువారం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు స్పష్టంగా జవాబు ఇచ్చారు. జగన్ అరెస్టు అవుతారా? లేదా? అనే దానిపై నారా లోకేష్ మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఆరోపిస్తున్నట్లు పెద్దిరెడ్డిపై పాతకక్షలే ఉండుంటే.. 2014 – 19 మధ్య కాలంలో అసలు బయట తిరిగేవారా? అని అన్నారు. ఆదాన్ డిస్టిలరీస్ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ కంపెనీకి డబ్బులు వెళ్లలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ శివారులోని ఫాంహౌస్‌లో దొరికిన డబ్బులు తనవి కాదని రాజ్ కెసిరెడ్డి చెప్పాడంటే.. అవి జగన్ డబ్బులేనని అర్థం చేసుకోవాలంటూ లోకేష్ అన్నారు. ఓ మద్యం కంపెనీ రూ. 400 కోట్ల బంగారం కొనుగోలు చేస్తుందా? మద్యం కంపెనీకి అదేమైనా ముడి సరుకా? అంటూ జగన్‌కు సూటిగా ప్రశ్నలు వేశారు. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందంటూ లోకేష్ తెలిపారు. రాష్ట్రానికి రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయంటూ ఆయన వెల్లడించారు. ఎంఓయూ విధానం తీసుకురాకుండా నేరుగా కార్యరూపంలోకే తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్ కాల్ ద్వారా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ–మెయిల్ పంపించారంటూ లోకేష్ తెలిపారు. ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని చెబుతూ ఈ మెయిల్ సారాంశం అని పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైఎస్సార్ సీపీ నేతలతో సంబంధాలు ఉన్నాయని, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ సంస్థతో మురళీ కృష్ణకు సంబంధం ఉన్నట్లు తమకు తెలిసిందని లోకేష్ మీడియా ఎదుట వివరించారు.

## గరం నడిబొడ్డున సయా దందా

యువతకు డబ్బుల ఆశ చూపి వారికి గాలం వేసి ఏదో ఒక రీతిలో స్పెర్మ్ కలెక్ట్ చేస్తున్నారు నిర్వాహకులు. ఈ దందా పూర్తిగా అక్రమమే అయినా మూడు స్పెర్లు ఆరు అండాలుగా పె–రిగిపోతున్నదని పోలీసులే చెబుతున్నారు. డబ్బు ఆశ చూపించి హైదరాబాద్ లో పురుషుల నుంచి వీర్యాన్ని, మహిళల నుంచి అండాలను సేకరించి అహ్మదాబాద్ లో ఫెర్టిలిటీ సెంటర్కు తరలిస్తున్న ముఠాలో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. 'ఇండియన్ స్పెర్మ్ క్' పేరుతో వారు నిర్వహిస్తున్న స్పెర్మ్ బ్యాంకులోని యంత్రాలు, రిజిస్టర్లతో పాటు సరగసీ అప్లికేషన్లనూ స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం. సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని బ్లూ సీ హోటల్పై అంతస్తులో ఇండియన్ స్పెర్మ్–క్ క్రయోసిస్టం క్లినిక్ ఉంది. గుజరాత్, ఢిల్లీలోని సరోగసీ, టెస్ట్ ట్యూబ్ సెంటర్ల కోసం శాంపిల్స్ సేకరణ జరుగుతున్నదని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిం–ది. సరోగసి కోసం స్పెర్మ్ సేకరిస్తున్న క్లినిక్ నిర్వాహకులు స్పెర్మ్ని అహ్మదాబాద్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్పెర్మ్ క్వాలిటీని బట్టి దాతలకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఇస్తున్నారు. అండాలకు కూడా ఇదే విధంగా ఇస్తున్నారు. కాలేజీ యువతను అట్రాక్ట్ చేసి వారి నుంచి స్పెర్మ్, ఎగ్స్ సేకరిస్తున్నారని, ఇందులో ఎగ్స్ కోసం ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతున్నట్లు తెలిసింది.

**విస్తుపోయే నిజాలు**

సికింద్రాబాద్ స్పెర్మ్ టెక్ సంస్థపై జరిగిన పోలీసుల దాడుల్లో విస్తుపోయే నిజాలు వె–లుగుచూశాయి. అద్దె గర్భాల కోసం అక్రమంగా వీర్యాన్ని, అండాలను సేకరిస్తున్న ఇండియన్ స్పెర్మ్ టెక్ మేనేజర్ పంకజ్సోనిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు పోలీసులు పంకజ్తో పాటు సంపత్, శ్రీను, జితేంద–ర్, శివ, మణికంఠ, బోరోలను అదుపులోకి తీసుకున్నారు. సికింద్రాబాద్లోని ఇండి–యన్ స్పెర్మ్ టెక్ సంస్థపై జరిగిన పోలీసుల దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 16 స్పెర్మ్, ఎగ్ శాంపిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ చట్టం 2021, సరోగసి చట్టం 2021లను ఈ సంస్థ ఉల్లంఘించినట్లు పోలీసులు గుర్తించా–రు. మనదేశంలో సరోగసీ, స్పెర్మ్ కలెక్షన్లకు సంబంధించి నిర్దిష్ట చట్టాలున్నాయని డీఎం అండ్ హెచ్ ఓ వెంకటి తెలిపారు. కమర్షియల్ సరోగసీ మన దేశంలో పూర్తిగా నిషేధమని ఆయన వెల్లడించారు.

## ఉప ఎన్నికకు మూడు నెలల సమయం ఉంది - కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 01(క్రైమ్ మిర్రర్): పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు నిర్వహించిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్ గా అనర్హత వర్తించాలని చెప్పిన మాటలకు, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. దమ్ముంటే, నిజాయితీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పదిమంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తరఫున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికైన పదిమంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాదిమంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

## మాలేగావ్ పేలుళ్ల కేసు తీర్పుపై స్పందించిన అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, ఆగస్టు 01 (క్రైమ్ మిర్రర్): మాలేగావు పేలుళ్ల కేసులో నిందితులంతా నిర్దోషిలేనని కోర్టు తీర్పు విలువరించడంపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. నిందితులు అందరూ నిర్దోషిలే అయితే ఆ ఆరుగురుని ఎవరు చంపినట్టు అని ప్రశ్నించారు. ఆధారాలు లేవంటూ నిందితులకు క్లీన్ చీట్ ఇవ్వడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నమాజ్ చేస్తున్న వారిని మతం పేరుతో టార్గెట్ చేసి దాడి చేశారని ఆయన ఆరోపించారు. బాంబు పేల్చి ఆరుగురుని బలి తీసుకున్నారని, పేలుడు దాటికి 100 మందికి పైగా గాయపడ్డారని ఎంపీ గుర్తు చేశారు. మతం పేరుతో జరిగిన ఈ దారుణం కోర్టులో నిరూపణ కాలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు అసంతృప్తిని కలిగించిందని వ్యాఖ్యానించారు. ముంబై సబర్బన్ రైలు పేలుళ్ల తీర్పు పై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయాన్ని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ గుర్తు చేశాడు. ఆ కేసులోను ఆధారాలు స్పష్టంగా లేవని కారణంతో నిందితులను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసిందని చెప్పారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించారన్నారు. ఆ కేసు తరహాలోనే మాలేగా పేలుళ్ల కేసు తీర్పు పైన ఫడ్నవీస్, మోదీ ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాయా? అని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణస్వీకారం



హైదరాబాద్, ఆగస్టు 01 : తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జీలు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణారెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహిద్దీన్ తో సీజె జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28 ఆమోదం ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30 కి చేరింది.